దయనీయం

అన్నదాతల్లో దిత్వా గుబులు

జిల్లాలో కురుస్తున్న వర్షాలు • తడిసి నేలవాలుతున్న వరి • పంట చేతికందదంటున్న రైతులు

దిత్వా తుఫాను నేపథ్యంలో అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయారైంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కంకులు తడిచి వరి నేలవాలుతోంది. దీంతో పంట చేతికి అందుతుందోలేదోననే భయం రైతన్నను వెంటాడుతోంది. దీనికి తోడు మేఘాలు కమ్మేసి సూర్యుడు బయటకు రాకపోవడంతో పట్టాలు కప్పేసి ఉంచిన ధాన్యం ఆరబెట్టడానికి అవకాశం లేక అవస్థలు పడుతున్నారు. తేమశాతం పెరిగి రంగు మారుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇదే అదనుగా భావించిన మిల్లర్లు, వ్యాపారులు ధరలు తగ్గించి అడగడం మరింత కలవర పాటుకు గురి చేస్తోంది.

- సూర్యుడు రాక.. ఆరబెట్టలేక పట్టాల కిందే రోజుల తరబడి ధాన్యం
- తేమశాతం పెరిగి రంగు మారుతుందని ఆందోళన
- ఇదే అదనుగా ధర తగ్గించి అడుగుతున్న వ్యాపారులు, మిల్లర్లు



మచిలీపట్నం మండలంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో ఇప్పటి వరకు 55 వేల హెక్టార్లకుపైగా వరి కోతలు పూర్తయ్యాయి. మరో 1.06 లక్షల హెక్టార్లలో పంట కోతకు సిద్ధంగా ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో అధిక శాతం మంది రైతులు వరి కోతలను వాయిదా వేశారు. గత మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా తేలికపాటి వర్షాలు కురుస్తుడటంతో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట రోజుల తరబడి తడిచి నానిపోతోంది. బలమైన గాలులు వీస్తే తడిచి బరువెక్కిన కంకుల కారణంగా వరిపైరు నేలవాలిపోతుందని రైతులు చెబుతున్నారు. గత మూడు రోజులుగా సూర్యుడు కనిపించకుండా ఆకాశం మేఘావృతమై ఉండటం, తేలికపాటి వర్షాలు పడటంతో చేతికందే దశలో ఉన్న పంటకు తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి మచిలీపట్నం, గుడివాడ, చల్లపల్లి, మోపిదేవి, తదితర ప్రాంతాల్లో ఒకమోస్తరు వర్షం కురిసింది.

రాశులపైనే ధాన్యం

మోపిదేవి మండలంలోని పెదప్రోలు వెంకటాపురం, పెదకళ్లేపల్లి, కొక్కిలిగడ్డ, మోపిదేవి తదితర గ్రామాల్లో రహదారుల వెంబడి ధాన్యం రాశులుగానే ఉండిపోయింది. పెదప్రోలు వద్ద జాతీయ రహదారి-216పై అరకిలో మీటరుకుపైగా ధాన్యం రాశులు పరదాలు కప్పి ఉంచారు. మొవ్వ మండలంలో భట్లపెనుమర్రు, పెడసనగల్లు, కాజ, అవురిపూడి, చినముత్తేవి, కారకంపాడు, మొవ్వ, కోసూరు, నిడుమోలు తదితర గ్రామాల్లో ధాన్యం సంచులకు ఎత్తి ఉన్నవాటితో

మిగతా 4లో..

బస్తా ధాన్యం రూ. 1,400

యంత్రాలతో కోసిన ధాన్యంలో తేమశాతం అధికంగా ఉందనే కారణంతో రైతులు ధాన్యం ఆరబెట్టేందుకు రహదారులపైకి చేర్చారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ధాన్యం విక్రయించేందుకు రైతులు వ్యాపారులు, మిల్లర్ల వద్దకు వెళితే 75 కిలోల బస్తా ధాన్యం రూ.1,400 నుంచి రూ.1,450 వరకు అడుగుతున్నారు. దీంతో రైతులు ధాన్యంలో తేమశాతం 17 పాయింట్లు వచ్చే వరకు ఆరబెడదామనే ఉద్దేశంతో అలానే ఉంచేశారు. గత మూడు రోజులుగా ఆకాశం పూర్తిస్థాయిలో మేఘాలు కమ్మి ఉండటంతో ధాన్యం రాశులపై ఉన్న పరదాలను తొలగించేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఒకటీ రెండు రోజులపాటు ఆరబెట్టిన ధాన్యం రాశులుగా ఉంటే రంగు మారే అవకాశాలు తక్కువని, యంత్రాల ద్వారా కోసిన ధాన్యం రాశులుగా పోసి ఒకరోజు కూడా ఆరబెట్టకుండా ఉంటే ధాన్యం రంగు మారి పోవడంతో పాటు, నాణ్యత దెబ్బతింటుందని రైతులు భయపడుతున్నారు. మొంథా తుఫాను కారణంగా పంట ఎకరానికి ఐదు నుంచి ఏడు బస్తాల వరకు తగ్గిందని చెబుతున్నారు. ప్రస్తుతం దిత్వా తుఫాను ప్రభావంతో వర్షం పడుతుండటంతో కోత కోయాల్సిన పంట దెబ్బతిని ఎంతమేర నష్టం వాటిల్లుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

పర్యాటకశాఖ ఆస్తుల పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం వ్యవహారం వివాదాస్పదంగా మారింది. విజయవాడ డివిజన్‌లోని యూనిట్లకు ఇటీవల టెండర్లు ఆహ్వానిస్తే ప్రముఖ సంస్థలు ముఖం చాటేశాయి. ఎటువంటి అర్హతలు లేని ఒకే ఒక్క సంస్థ మాత్రం బిడ్‌ను దాఖలు చేసింది. ఈ విషయం రహస్యంగా ఉంచడంతో చర్చకు దారితీసింది. దీనిపై ఉన్నతాధికారులను సీఎంవో ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో చైర్మన్ ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్యదర్శి అజయ్ జైన్ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఇక్కడి వ్యవహారాలను చైర్మన్ బాలాజీ పీ4 చైర్మన్ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన టెండర్లు, బిడ్లను పరిశీలించాలని సీఎంవోను ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది.

పర్యాటక రచ్చ!

టూరిజం పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంపై భిన్నస్వరాలు

- విజయవాడ డివిజన్ యూనిట్ల పీపీపీకి ఇటీవల టెండర్ల ఆహ్వానం
- బిడ్ వేసేందుకు ముందుకురాని ప్రముఖ సంస్థలు
- అర్హతలు లేని ఒకే ఒక్క ప్రైవేటు సంస్థ బిడ్ దాఖలు
- ఈ విషయం రహస్యంగా ఉంచడంతో చర్చ
- దీనిపై ఉన్నతాధికారులను ప్రశ్నించిన సీఎంవో
- చైర్మన్ పీపీపీని అడ్డుకుంటున్నారని సీఎంకు సెక్రటరీ అజయ్ జైన్ ఫిర్యాదు
- ఇక్కడి వ్యవహారాలను పీ4 చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన బాలాజీ
- సీఎం వద్దకు విషయం.. టెండర్లు, బిడ్లను పరిశీలించాలని సీఎంవోకు ఆదేశం



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): విజయవాడ డివిజన్ పరిధిలోని పర్యాటక ఆస్తులను పీపీపీ (పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టు)కి ఇవ్వాలన్న ప్రతిపాదనల నేపథ్యంలో టెండర్లు దక్కించుకునేందుకు అర్హత కలిగిన సంస్థలు ఒక్కటి కూడా ముందుకు రావటంలేదని తెలిసింది. హరిత బెర్మ్‌పార్క్, భవానీ ఐల్యాండ్, బాపట్ల సూర్యలంక బీచ్ రిసార్ట్, నాగార్జున సాగర్ రిసార్ట్‌ల క్లస్టర్‌కు పడిన ఒకే ఒక్క బిడ్ కూడా అర్హతలు లేని సంస్థ వేసిందన్న సంగతి వెలుగు చూసింది. ఇతర రాష్ట్రాల్లో పనిచేసిన అనుభవం కూడా లేని సంస్థ బిడ్‌ను వేసినట్టు సమాచారం. ఈ సంస్థకు తగిన ఆర్థిక పరిస్థితి కూడా లేదని తెలుస్తోంది. ఇప్పటివరకు ఎవరు

మిగతా 4లో..

వ్యవసాయ శాఖ మాజీ జేడీ

నాగమణెమ్మపై వేటు

- ఎరువుల డీలర్ల నుంచి వసూళ్ల ఆరోపణలు
- నాడు ఆర్‌బీకే సిబ్బంది పదోన్నతుల్లో చేతివాటం!
- సస్పెండ్ చేస్తూ వ్యవసాయశాఖ ఉత్తర్వులు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయశాఖ మాజీ జేడీ ఎస్.నాగమణెమ్మపై అధికారులు వేటు వేశారు. ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నాగమణెమ్మ జిల్లాలో వ్యవసాయ శాఖ జేడీగా పనిచేశారు. ఆ సమయంలో ఆమె ఎరువులు, విత్తన విక్రయ డీలర్లను వేధించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయ సంవత్సరం (జూన్ నుంచి) ప్రారంభమయ్యే సమయంలో నకిలీ విత్తనాల విక్రయాలు చేస్తున్నారని, నకిలీ ఎరువులను రైతులకు కట్టబెడుతున్నారని నాగమణెమ్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించేవారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిని కట్టడి చేయడానికి దాడులు చేసేవారు. వాటి వెనుక ముడుపుల వ్యవహారాలు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆమె తనిఖీలకు వెళ్లిన దుకాణాల యజమానుల నుంచి రూ.10 వేల నుంచి రూ. 20 వేల వరకు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పలువురు డీలర్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కృష్ణాజిల్లా ఫెర్టిలైజర్స్ సీడ్స్ డీలర్ల అసోసియేషన్ తరఫున ఈ ఫిర్యాదులు అధికారులకు అందాయి. వాటిని పరిశీలించిన అధికారులు రాత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని నోటీసులు ఇచ్చారు. అభియోగాలు నమోదైన పది రోజుల్లో ఈ సంజాయిషీ ఇవ్వాలని నోటీసులు ఇచ్చినప్పటికీ నాగమణెమ్మ స్పందించలేదు. ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్న అధికారులు ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నాడు ఆర్‌బీకే సిబ్బంది విషయంలోనూ..

వైసీపీ ప్రభుత్వం రైతుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులు పండించిన పంటలను ఇక్కడ విక్రయించుకునేవారు. రైతు భరోసా కేంద్రాల్లో కార్యకలాపాలను నిర్వహించడానికి సిబ్బందిని నియమించారు. ఈ సిబ్బందికి పదోన్నతులు కల్పించే విషయంలో నాగమణెమ్మ అవకతవకలు చేసినట్టు విమర్శలు ఉన్నాయి. వారికి ఇవ్వాల్సిన పదోన్నతులు ఇవ్వకుండా అర్ధాంతరంగా బదిలీలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అందులోని సిబ్బంది ఆందోళన చేశారు. చివరికి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. నాగమణెమ్మ తీరుపై ఆర్‌బీకే సిబ్బంది ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

విజయవాడ నగరానికి పొగ ముప్పు పొంచి ఉంది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో వరి కోతలు ముమ్మరం కావడంతో పెద్ద ఎత్తున చేలల్లో ఎండుగడ్డి వ్యర్థాలను రైతులు తగలబెడుతున్నారు. దీంతో భారీగా పొగ వ్యాపిస్తుంది. ఈ పొగ అంతా విజయవాడ నగరాన్ని చుట్టుముడుతోంది. ఇప్పటికే వాయు కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తున్న తరుణంలో ఈ పొగతో ఇంకాస్త ప్రమాదకరంగా మారనుంది. ఈ విషయం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

కమ్మేస్తున్న పొగ

విజయవాడకు పొంచి ఉన్న కాలుష్యం ముప్పు

- ఉమ్మడి కృష్ణాజిల్లాలో వందలాది ఎకరాల్లోని గడ్డి వ్యర్థాలకు నిప్పు
- భారీగా వ్యాపిస్తున్న పొగ.. నగర ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- గుండె, క్యాన్సర్, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులు ప్రబలే ప్రమాదం

ఆంధ్రజ్యోతి ఫోకస్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఉమ్మడి కృష్ణాజిల్లాలో వరి కోతలు సగం వరకు పూర్తయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా తెరిచారు. ఎన్టీఆర్ జిల్లాలో 1.20 లక్షల హెక్టార్లు, కృష్ణాజిల్లాలో 1.61 లక్షల హెక్టార్లలో వరి పంట వేశారు. దాదాపుగా రెండు జిల్లాల్లో 20 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. మళ్లీ పంటలకు భూములు సిద్ధం చేసుకునే దానిలో భాగంగా పొలాల్లోని ఎండు దుబ్బులను తొలగించటం ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ట్రాక్టర్‌తో దున్నటం, ఆ తర్వాత వాటిని ఏరటం రైతులకు పనిగా మారుతోంది. దీంతో రైతులు ఖర్చు లేకుండా ఉండటం కోసం వరి దుబ్బులను కాల్చేస్తున్నారు.



విజయవాడను చుట్టుముడుతున్న కాలుష్యం

ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో, విజయవాడ నగరానికి సమీపంలో ఉన్న మండలాల వరి చేలను తగలబెడుతున్నారు. వందలాది ఎకరాల్లోని గడ్డి వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల దట్టంగా పొగ వ్యాపిస్తోంది.

మిగతా 4లో..

ప్రజారోగ్యంపై దుష్ప్రభావం

వరి చేలల్లో గడ్డి, ఇతర వ్యర్థాలు తగలబెటడం వల్ల వచ్చే పొగ ద్వారా కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్స్, పాలీసైక్లిక్ అరోమేటిక్ హైడ్రోకార్బన్స్, సల్ఫర్ డయాక్సైడ్స్‌తో పాటు ఫార్మాల్డిహైడ్, బెంజీన్, అసిటాల్డిహైడ్ వంటి అసిడిటీవ్ గ్యాసెస్, డయాక్సిన్స్, ఫ్యూరాన్లు, మీథేన్, కార్బన్ డై ఆక్సీడ్ తదితర విషతుల్య వాయువులు ఉత్పత్తి అవుతాయి. వీటిని పీల్చడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. గుండె, ఊపిరితిత్తులు, క్యాన్సర్, శ్వాశకోశ సమస్యలు, క్రానిక్ బ్రాంకైటిస్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. దుమ్ము, పొగ వల్ల ఊపిరితిత్తులపై ప్రభావం పడటం వల్ల దగ్గు, ఉబ్బసం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు తలెత్తుతాయి. పొగ ద్వారా కళ్లల్లో మంట, నీరు కారడం, ముక్కు, గొంతు నొప్పి వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

గుండె పోటుతో కౌలు రైతు మృతి



రామారావు(ఫైల్)

గుడివాడ రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గుండె పోటుతో కౌలు రైతు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గుడివాడ మండలం సీపూడి శివారు కాశిపూడికి చెందిన కౌలు రైతు గుండె రామారావు (60) ఎకరన్నరలో వరి సాగు చేశారు. పంట చేతికి రావడంతో యంత్రం ద్వారా కోయించారు. ధాన్యం కాశిపూడి లాకుల సమీపంలో ఖాళీ స్థలంలో ఆరబెట్టుకుంటున్నారు. మధ్యాహ్నం ఆకస్మాత్తుగా వర్షం కురుస్తుండటంతో పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తూ గుండె పోటుతో రామారావు కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే రామారావు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కృష్ణాతరంగ్-2025 ఏర్పాట్లు పూర్తి

- కృష్ణా యూనివర్సిటీ వీసీ కె.రాంజీ
- వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ప్రారంభం రేపు

6

నకిలీ మద్యం కేసులో మరో ఇద్దరు

మెమో దాఖలు చేసిన సిట్ » ఇద్దరూ నకిలీ మద్యం సరఫరాదారులే



(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : నకిలీ మద్యం తయారీ కేసులో మరో ఇద్దరు కొత్త నిందితులు చేరారు. దీనికి సంబంధించి సిట్ విజయవాడలోని ఆరో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం మెమో దాఖలు చేసింది. జినేష్(ఏ24), శిబు(ఏ25)లను నిందితులుగా చేర్చారు. ఈ విషయాన్ని సిట్ అధికారులు కోర్టుకు తెలియజేశారు. ఈ కేసులో తిరులశెట్టి శ్రీనివాసరావు(ఏ13)కు వారు నకిలీ మద్యం సరఫరా చేసినట్టు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించి, వారు ఇచ్చిన వాంగ్మూలను పరిశీలించిన అధికారులు కొత్త నిందితుల నిగ్గు తేల్చుకున్నారు. ఈ ఇద్దరు అద్దేపల్లి జనార్దనరావు వద్ద పనిచేసినట్టు నిర్ధారించారు. ఈ ఇద్దరు నిందితులు ఒడిసా రాష్ట్రానికి చెందిన వారని సమాచారం. ఈ కేసులో నిందితులుగా అంతా దాస్, మిథున్‌దాస్, బాదల్ దాస్ ఒడిసాలోని గంజాం జిల్లాకు చెందిన వారు. వారు ప్రస్తుతం జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. వాళ్లందరినీ సిట్ కస్టడీకి తీసుకుని విచారించింది. ప్రస్తుతం జినేష్, శిబు పరారీలో ఉన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. త్వరలోనే వారిని పట్టుకుంటామని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ ఇద్దరు నిందితులు జనార్దనరావు తయారు చేసిన నకిలీ మద్యాన్నే శ్రీనివాసరావుకు సరఫరా చేశారా, లేక ఎక్కడి నుంచైనా తీసుకొచ్చి ఇచ్చారా అన్నది తేలాల్సి ఉంది.

కొక్కొరోకో..

సంక్రాంతికి వస్తున్నాం..

- పౌష్టికాహారంతో రహస్యంగా, సురక్షితంగా..
- విజయవాడ శివారు ప్రాంతాల్లో భారీగా పెంపకం
- సంక్రాంతి బరులే లక్ష్యం.. రంగు, జాతిని బట్టి రేటు
- రూ.30 వేల నుంచి రూ. 2 లక్షల వరకు ధర పలుకుతున్న పుంజులు
- నచ్చిన పుంజుకోసం ఎంతైనా తగ్గేదే లేదంటున్న పందెం రాయుళ్లు

4



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీఐ సోమేశ్వరరావు



3 కేజీల గంజాయి స్వాధీనం

- 9 మంది నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన పోలీసులు

గుడివాడ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను గుడివాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఆయన మాటల్లో.. గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ ఆదేశాల మేరకు గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి విక్రయాలపై నిఘా పెట్టారు. గుడ్లవల్లేరు మండలం, కౌతవరం రైల్వేస్టేషన్ దగ్గర పొదల్లో కొంతమంది గంజాయి కలిగి ఉన్నట్లు సమాచారం అందుకున్నారు. వెంటనే వెళ్లి దాడి చేసి గుడ్లవల్లేరు, పమిడిముక్కల, గుడివాడ, మచిలీపట్నం ప్రాంతాలకు చెందిన ఎరుకపాటి సందీప్, బెజ్జం గిరీష్, నత్తా ధనేష్, దరిశనం విజయ్, దిరిశం పవన్‌కళ్యాణ్, ఏరిసే అజయ్, లవుడియా సాంబయ్య, మేకా మోక్షజ్ఞ, ప్రత్తిపాటి రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 3.100 కేజీల గంజాయి, ద్విచక్రవాహనం, తొమ్మిది సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పొరుగు రాష్ట్రానికి చెందిన రాహుల్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

పనిచేయని నీకెందుకు ఉద్యోగం!
- అంగన్వాడీ ఆయాపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆగ్రహం
- తప్పుకుంటే వేరొకరిని పెట్టుకుంటామని హెచ్చరిక

4

పీఏసీఎస్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై పోరాటం

6

భవానీల దీక్ష విరమణ ఏర్పాట్లు పూర్తి చేయండి
- ఈవో శీనానాయక్


4

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కోటి దీపోత్సవం

కొక్కొ రొక్కొ..

సంక్రాంతికి వస్తున్నాం..

- పౌష్టికాహారంతో రహస్యంగా, సురక్షితంగా..
- విజయవాడ శివారు ప్రాంతాల్లో భారీగా పెంపకం
- సంక్రాంతి బరులే లక్ష్యం.. రంగు, జాతిని బట్టి రేటు
- రూ.30 వేల నుంచి రూ. 2 లక్షల వరకు ధర పలుకుతున్న పుంజులు
- నచ్చిన పుంజుకోసం ఎంతైనా తగ్గేదే లేదంటున్న పందెపు రాయుళ్లు




కాకి నెమలి

కాకి

కొక్కో రొక్కో.. అంటూ సంక్రాంతి పందెపు పుంజులు కూతపెడుతున్నాయి.. ఏడాదిగా పౌష్టికాహారం తీసుకుని బలిష్టంగా తయారై.. బరిలో దిగేందుకు ఉదయం సాయంత్రం చెరువుల్లో ఈతకొడుతూ యజమాని కనుసన్నల్లో వామప్ మ్యాచ్‌ల్లో పాల్గొంటూ కదనరంగానికి రెఢీ అవుతున్నాయి. విజయవాడ నగర శివారులోని మామిడి తోటల్లో 24/7 మెడికల్ కేర్, ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్న శునకాల రక్షణ వలయంలో సురక్షితంగా, రహస్యంగా ఇవి పెరుగుతున్నాయి. మరో నెలరోజుల్లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పందెపు రాయుళ్లు అనువైన రంగుల పుంజుల కోసం ఇప్పటి నుంచే వెదుకులాట ప్రారంభించారు. కావాల్సిన పుంజు దొరికితే ఎంత ధరైనా తగ్గేదే లేదంటున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ)

భోగిమంటలు, రంగ వల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు సంక్రాంతి పండుగలకు శోభ తీసుకొస్తాయి. అయితే ఇదంతా నాణెనికి ఒక వైపు మాత్రమే. మరోవైపు సంక్రాంతి పండగ మూడురోజులూ విశాలమైన బరుల్లో కొక్కో రొక్కో.. అంటూ కూతలతో కదనరంగంలో హోరెత్తించే కోడిపుంజుల రాజసం పండుగ సాంప్రదాయాల్లో అంతర్భాగమైపోయింది. జూద క్రీడ, జంతు హింస అనే నినాదాలు తరుచూ వస్తున్నప్పటికీ పందేల హోరు ప్రతీ ఏడాది నూతనత్వాన్ని సంతరించుకుంటూ అభివృద్ధి చెందుతుందన్నది జగమెరిగిన సత్యం.

బరులే లక్ష్యంగా..

ఈ ఏడాది సంక్రాంతి బరులు ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎక్కువగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికోసమే విజయవాడ నగర శివారులోని పలు ప్రాంతాల్లో పలువురు మూడునుంచి ఐదు ఎకరాల మామిడి తోటలను లీజుకు తీసుకుని పందెపు పుంజుల పెంపకాన్ని సాగిస్తున్నారు. మంచి పిల్లలను సేకరించి వాటిని అత్యంత శ్రద్ధగా పెంచుతూ పందేలకు సిద్ధం చేస్తున్నారు. పుంజుల శిక్షణ కోసం అక్కడే స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుచేశారు. కదనరంగంలో కోడి అలసిపోకుండా.. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పుంజును ఈత వేయిస్తున్నారు. జీడిపప్పు, బాదంపప్పు, రాగులు, సజ్జలు, ఉడికించిన కోడి గుడ్లు, మటన్ తదితర పౌష్టికాహారాన్ని ఇచ్చి బలిష్టంగా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఏడునెలల వయసు దాటితే పుంజు కూతకు వస్తుంది. అప్పుడప్పుడు ప్రాక్టీస్ కోసం వామప్ పోటీలు నిర్వహిస్తుంటారు. పుంజుల కోసం 24/7 మెడికల్ కేర్, ప్రత్యేక శునకాలతో రక్షణ ఏర్పాట్లు చేశారు.

కోడి డేగ


యాబ్రాస్

రసంగి

పూర్వం రాజుల కాలంలో రాజ్యాల మధ్య జరిగే యుద్ధాల్లో మనుషుల ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ముందుగా రాజులు కోడి పందేలు వేసేవారని, గెలిచిన పుంజు యజమాని రాజుకు ఓడిన పుంజు యజమాని రాజు తన రాజ్యాన్ని అప్పగించే సంస్కృతి కొనసాగేది.. అని కోళ్ల కోసమే పుట్టుకొచ్చిన కుక్కుట శాస్త్రం చెబుతోంది. నాటి నుంచి రాజుల పౌరుషానికి ప్రతీకగా కోడి పందేలు సాంప్రదాయంగా మారిపోయాయి. కోడిపుంజు ఈకలను బట్టి ఒక్కో కోడికి ఒక్కో రంగును కుక్కుట శాస్త్రం కేటాయించింది. ఏఏ సమయాల్లో ఏఏ రంగు పుంజు గెలుస్తుందో ఈ శాస్త్రంలో పేర్కొనబడింది. శాస్త్రాన్ని అవపోసన పట్టిన ఇరువురు వ్యక్తులు బరిలో వదిలే రెండు పుంజుల్లో ఒకటి మాత్రమే గెలవడం కొసమెరుపు.


విజయవాడ శివారు ప్రాంతంలో భారీగా పెంచుతున్న పందెపు పుంజులు

నెమలి


సేతువ

ఎర్ర కక్కెర

రంగును బట్టి రేటు

కోడి డేగ, కాకి డేగ, కాకి, తెల్ల నెమలి, సేతువా, కాకి నెమలి, నెమలి, కొంకిరాయి, ఎర్ర కొంకిరాయి, పచ్చ కాకి, రసంగి, పెట్టమారి.. ఇవీ బరిలో పాల్గొనే కోడి పుంజుల పేర్లు. వీటిల్లో కోడి డేగకు అత్యధికంగా పందెపు రాయుళ్ల ఫ్యాన్స్ ఉంటారు. సంక్రాంతి సమయంలో బరుల వద్ద ఎక్కువగా కోడి డేగలకే స్థానం ఇస్తారు. విజయవాడ నగర శివారులో పెరుగుతున్న కోడి పుంజుల కోసం ఇప్పటి నుంచే పందెపు రాయుళ్లు జల్లెడ పడుతున్నారు. జూదగాళ్లు జాతకాలను అత్యధికంగా విశ్వసిస్తారని నానుడి ఉంది. పందెపు రాయుళ్లు ముందుగా వారి జాతకాన్ని తెలుసుని దానికి కుక్కుట శాస్త్రంలోని కోడి రంగుకు సింక్ చేసి అలాంటి వాటి కోసం వెదుకులాట ప్రారంభించారు. డిమాండ్‌ను బట్టి పెంపకందారులు ఒక్కో పుంజును రూ.35 వేలనుంచి రూ.2 లక్షలకు విక్రయిస్తున్నారు. ఏడాదిన్నర పెంచితే రూ. లక్షల్లో ఆదాయం వస్తుండటంతో పెంపకం ఓ కుటీర పరిశ్రమగా మారిపోయింది.


పెట్టమారి


తెల్ల నెమలి


కక్కెర


భవానీల దీక్ష విమరణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈవో

భవానీల దీక్ష విరమణ ఏర్పాట్లు
త్వరితగతిన పూర్తి చేయండి

- ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 11 నుంచి 15 వరకు జరగనున్న భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఈవో వీకే శీనానాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలసి దుర్గగుడి పరిసర ప్రాంతాలు, క్యూలు, దుర్గగుడి ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న హోమగుండాలు, ఇరుముడుల కౌంటర్లు, కేశఖండనశాల, స్నానఘాట్లను పరిశీలించి ఆయాప్రాంతాల్లో చేపట్టనున్న ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనుల నాణ్యతలో ఎటువంటి అలసత్వం వహించొద్దని, ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. దర్శన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవానీ దీక్షల విరమణలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తుగానే లోటుపాట్లను గుర్తించి తగినచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అవార్డును అందుకుంటున్న ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు దేసు నీరజ, కార్యనిర్వహణాధికారి సమ్మెట ఆంజనేయస్వామి

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కోటి దిపోత్సవం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలోని రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసంలో సందర్భంగా నిర్వహించిన కోటి దీపోత్సవం తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించింది. నవంబరు 13న జరిగిన 35 అడుగుల పరమశివుని విగ్రహం ఎదుట 3902 మంది భక్తులు కోటి దీపాలను వెలిగించారు. దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ దేసు నీరజ, కార్యనిర్వహణాధికారి సమ్మెట ఆంజనేయస్వామిలకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ చైర్మన్ డాక్టర్ చింతపట్ల వేంకటాచారి అవార్డును అందజేశారు. టీడీపీ నేత గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ, నూతన కమిటీ ఏర్పడిన కొద్ది రోజుల్లోనే వినూత్న రికార్డు సాధించడం అభినందనీయమన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ చింతపట్ల వేంకటాచారి మాట్లాడుతూ, 35 అడుగుల పరమశివుని విగ్రహం ఎదుట కోటిదీపార్చన నిర్వహించడం అరుదైన విషయమన్నారు. మునిసిపల్ మాజీచైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, దేవాలయంలో దేసు సుబ్రహ్మణ్యం ఆధ్యాత్మికసేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ పి.రమేష్, కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము, బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్, అర్బన్ బ్యాకు చైర్మన్ దిలీప్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, గుడివాడ క్రైం ఇన్‌స్పెక్టర్ ఇంజరపు రమణి, కన్యకాపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ, టీడీపీ నాయకుడు మరకాని నాగ సతీష్‌బాబు తదితరులు మాట్లాడారు. అనంతరం డాక్టర్ చింతపట్ల వెంకటాచారిని, అర్చకుడు భాస్కరశర్మను ఘనంగా సత్కరించారు.

7 నుంచి మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈనెల 7న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు జరగనున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో రామారావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాల్లో 4040 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. 7న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. మచిలీపట్నంలో 9 కేంద్రాల్లో 1838 మంది, గుడివాడలో 6 కేంద్రాల్లో 1213 మంది, ఉయ్యూరులో 5 కేంద్రాల్లో 989 మంది పరీక్షలకు హాజరవుతున్నారని, విద్యార్థులకు హాల్‌టికెట్లను సత్వరం ప్రధానోపాధ్యాయులు అందజేయాలని డీఈవో సూచించారు.

మెగా పీటీఎం 3.0కి పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులకు సాదర స్వాగతం
- పాఠశాల, కళాశాల విద్యాశాఖల అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్,డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : స్వర్ణాంధ్ర లక్ష్యాలు, విద్యారంగ సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు) కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈనెల 5న మెగా పీటీఎం 3.0 జరగనుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమ సన్నద్ధతపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో ఎంఈవోలు, ఇంటర్మీడియట్ అధికారులతో ప్రత్యక్షంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెగా పీటీఎం స్ఫూర్తికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, అకడమిక్‌గా విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు)పై ముఖాముఖీ చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడంపై దృష్టిసారించాలన్నారు. పాఠశాలల్లో ఈ ఏడాది కొత్తగా అసెస్‌మెంట్ బుక్‌లెట్‌ను ప్రవేశపెట్టారని, ఇందులో పిల్లలు పరీక్షలు ఎలా రాశారు, వారు సాధించిన పురోగతి, పొందిన ఫలితాలు ఇవన్నీ ప్రోగ్రెస్ కార్డులో ఉంటాయన్నారు. కేవలం మార్కులే కాకుండా పిల్లల విద్యాభివృద్ధి, శారీరక ఆరోగ్యం, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగ సామర్థ్యాలు వంటివన్నీ నమోదై ఉంటాయన్నారు. చిన్నారుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడంలో తల్లిదండ్రులు ఎలాంటి సహాయసహకారాలు అందించాలనే విషయంపైనా దిశానిర్దేశం చేయాల్సి వుంటుందని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు

రాష్ట్రప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెగా పీటీఎం 3.0కు ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో దశలవారీగా అమలు చేయాల్సిన కార్యక్రమాలతో పాటు ముఖాముఖి చర్చలు, ఎగ్జిబిషన్స్, తరగతి గదుల సందర్శన, కెరీర్ గైడెన్స్‌తో పాటు మనోవికాసానికి సంబంధించిన వీడియోల ప్రదర్శన తదితరాలకు సంబంధించి కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.ప్రభాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ ఎం.రజనీకుమారి, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల వ్యవస్థతో రైతులకు భాగస్వామ్యం

కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి వ్యవసాయానికి కేవలం సాంకేతిక నైపుణ్యం మాత్రమే చాలదని, సామాజిక పరిజ్ఞానం కూడా అవసరమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల వ్యవస్థతో రైతులకు నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని కల్పించిందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. మంగళవారం విజయవాడ జలవనరులశాఖ ఆవరణలో రైతుశిక్షణ కేంద్రంలో ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలోని సాగునీటి వినియోగదారుల సంఘాలకు బాధ్యతలను పెంపొందించడంపై జలవనరులశాఖ ఆధ్వర్యంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్.మొహిద్దీన్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆళ్ల మాట్లాడుతూ, సాగునీటి సంఘాల అధ్యక్షులు పంట క్యాలెండర్లు, వారబందీ అమలులో సహకరించడం, వివాదాల పరిష్కారం, నేల-నీటి నాణ్యతను అంచనాకు కృషి చేయాలని సూచించారు. సాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ, నాగార్జునసాగర్ కాలువ రెండు, మూడు జోన్‌లలో 3.67 లక్షల ఎకరాల ఆయకట్టు వుందని దీన్ని ఆనుకొని చెరువులు, బోర్లు కింద 1.77 లక్షల ఎకరాల ఆయకట్టును పెంచడానికి సాగునీటి సంఘాల ప్రతినిధులు కృషిచేయాలని, నీటి సంఘాలకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు అప్పగించిన పనులను డిసెంబరు నెలాఖరులోపు పూర్తిచేయాలని సాగునీటి సంఘాల ప్రతినిధులకు సూచించారు. భూగర్భ జలశాఖ డిప్యూటీ డైరక్టర్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, వాగులపై చెక్ డ్యాంలు, చెరువుల పూడికతీత, కాలువల పూడిక తీత తదితర నీటి సంరక్షణ పనులను సాగునీటి సంఘాల ప్రతినిధులు చేపట్టి భూగర్భ జలాల పరిరక్షణ పెంపొందించాలన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్.మోహిద్దీన్ మాట్లాడుతూ ప్రాజెక్టు కమిటీ పరిధిలోని నీటి నిర్వహణను మెరుగుపరచడానికి 9 సబ్ డివిజన్ పరిధిలో 90 మంది అవుట్‌సోర్సింగ్ కింద లస్కర్లను నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు, నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ఎస్ఎస్‌పీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కె.రామదాసు, కె.కిషోర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు మరియు జలవనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దయనీయం

(3వ పేజీ తరువాయి)

పాటు, రాశులు పోసి నాలుగైదు రోజులైంది. ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో లేవనే కారణంతో రహదారులపైనే ఉంచేశారు. గత ఐదు రోజులుగా అలానే ఉండిపోయాయి. మొవ్వ మండలంలోని 21 పంచాయతీల్లో అన్ని గ్రామాల్లో ఎక్కడికక్కడ ధాన్యం రాశులపైనే ఉండిపోయింది. గూడూరు మండలం తరకటూరు, గూడూరు తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గుడివాడ, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో నాలుగైదురోజుల క్రితం కోత కోసిన పంట పనలపైనే ఉంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరి పనలు తడిచి ముద్దయ్యాయి. గుడివాడ మండలంలో మంగళవారం కూడా కోతలు కోశారు. మధ్యాహ్నం నుంచి వర్షం కురవడంతో పనలు తడిచిపోయాయి.

పర్యాటక రచ్చ!

(3వ పేజీ తరువాయి)

టెండర్లు వేశారన్నది కూడా ఏపీటీడీసీ అధికారులు రహస్యంగా ఉంచారు. ఈ బిడ్‌ల వ్యవహారం వివాదాస్పదం కావటంతో తాజాగా సీఎంవో కార్యాలయం ఆరా తీయటంతో అర్హతలు లేని సంస్థ బిడ్లు వేసినట్టుగా తెలిసింది. దీనిపై సీఎంవో కార్యాలయం పర్యాటక శాఖ ఉన్నతాధికారులను ప్రశ్నించినట్టు సమాచారం. దీనిపై ఏం చేయాలో తెలియక పర్యాటక శాఖ ఉన్నతాధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. నగరంలోని మినర్వా, లెమన్ ట్రీ, స్టెర్లింగ్స్ అనే సంస్థలను బిడ్లు వేయాల్సిందిగా ఓ ఉన్నతాధికారి వారికి ఫోన్లు చేసి బతిమిలాడుతున్నట్టు సమాచారం. సీఎంవో కార్యాలయానికి వెళ్లే వరకు ఈ వ్యవహారాలేవీ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ఏపీటీడీసీ చైర్మన్‌పై సీఎంకు ఫిర్యాదు

ఏపీటీడీసీ చైర్మన్ బాలాజీపై రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక కార్యదర్శి అజయ్ జైన్ ఫిర్యాదు చేసినట్టు సమాచారం. పర్యాటక యూనిట్ల పీపీపీకి సంబంధించి ఔత్సాహిక సంస్థలను రానీయకుండా ఆయన అడ్డుకుంటున్నారని ఆరోపించినట్టు తెలిసింది.

కుటుంబరావును కలిసిన బాలాజీ

తనపై సీఎం చంద్రబాబుకు అజయ్ జైన్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో.. ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ రాష్ట్ర ప్రభుత్వ పీ4 చైర్మన్ కుటుంబరావును కలిసినట్టు తెలిసింది. పర్యాటక యూనిట్లను అజయ్ జైన్ బలవంతంగా పీపీపీ చేయాలని చూస్తున్నారని చెప్పినట్టు సమాచారం. లాభదాయకంగా మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉన్న పర్యాటక యూనిట్లను పీపీపీకి ఇవ్వాల్సిన అవసరం లేదని, బలవంతంగా ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించినట్టు తెలిసింది. దీనిపై స్పందించిన కుటుంబరావు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని బాలాజీకి చెప్పినట్టు సమాచారం. ఆ తర్వాత సీఎంతో ఆయన మాట్లాడినట్టు తెలిసింది. స్పందించిన చంద్రబాబు అసలేం జరుగుతుందో ఆరా తీయమని సీఎంవో కార్యాలయ ఉన్నతాధికారులను ఆదేశించినట్టు తెలిసింది. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు టెండర్లను ఎలా పిలిచారు? నిబంధనలు ఏమిటి? బిడ్లు వేసిన సంస్థలు, వాటి అర్హతల పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్నారని సమాచారం. టెండర్ల విధానం బాగానే ఉన్నా.. బిడ్లు వేసిన సంస్థలు అర్హతలు కలిగినవి కాదని గుర్తించి వాటి గురించి ప్రశ్నించినట్టు తెలిసింది.

లాభయదాయక యూనిట్ల పీపీపీని వ్యతిరేకిస్తున్న చైర్మన్, ఎండీ!

పర్యాటక యూనిట్ల పీపీపీపై రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి అజయ్ జైన్ చూపిస్తున్న అత్యుత్సాహం ఏపీటీడీసీలో కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అందరికీ తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోందని తెలిసింది. కొత్తగా అభివృద్ధి చేయాలనుకున్న వాటిని పీపీపీ కిందకు తీసుకురావాలికానీ, లాభదాయక యూనిట్లను పీపీపీకి అప్పగించాల్సిన అవసరం ఏముందని అభిప్రాయపడుతున్నారని సమాచారం. లాభయదాయక యూనిట్ల పీపీపీని ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి, చైర్మన్ బాలాజీలు తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలిసింది.

పనిచేయని నీకెందుకు ఉద్యోగం!

- అంగన్వాడీ ఆయాపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆగ్రహం
- తప్పుకుంటే వేరొకరిని పెట్టుకుంటామని హెచ్చరిక


అంగన్వాడీ కేంద్రం-2లో అలమరల్లోని బుక్స్, వస్తువులను తీసి పారేస్తున్న సూపర్‌వైజర్ సుజాత

తోట్లవల్లూరు, డిసెంబరు 2, (ఆంధ్రజ్యోతి) : 'దరిద్రపు దానా.. శుభ్రం తెలియదు.. నీవు పనిచేయలేవు.. ఎందుకు నీకీఉద్యోగం, ఆధార్ కార్డులో తప్పుడు వయస్సు నమోదు చేయించావు.. నీవు తప్పుకుంటే వేరే వారిని పెట్టుకుంటాం..' అంటూ అంగన్వాడీ ఆయాపై సూపర్‌వైజర్ సుజాత ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం దేవరపల్లి సెక్టార్‌లోని వల్లూరుపాలెం అంగన్వాడీ కేంద్రం-2కి వచ్చిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత శివాలెత్తారు. కేంద్రానికి రావటంతోనే అలమరల్లో ఉన్న పుస్తకాలు, ఇతర వస్తువులను తీసి విసిరివేశారు. శుభ్రత ఉండొద్దా, ఎవరైనా వస్తే ఏం సమాధానం చెప్పాలి.. అంటూ ఆయా నాగేశ్వరమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్, ఆయా పామర్రు కార్యాలయానికి రావాలంటూ హుకుం జారీచేశారు. బొడ్డపాడు అంగన్వాడీ కేంద్రంలో 15మంది పిల్లలున్నా ఎనిమిది నెలలుగా టీచర్ లేకుండా ఆయాతో నెట్టుకొస్తున్నారు. టీచర్ మెడికల్ లీవ్ పెట్టడంతో టీచర్ లేక ఎనిమిది నెలలుగా కార్యక్రమాలు కుంటుపడుతున్నాయన్నారు. బొడ్డపాడు అంగన్వాడీ కేంద్రం పరిస్థితిపై ఇన్‌చార్జి సీడీపీవో ఉషాను వివరణ కోరగా టీచర్ సుధారాణి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయి మెడికల్ లీవ్ పెట్టానంటోందని.. వివరాలన్నీ పీడీకి పంపించామని చెప్పారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఆరు నెలలుగా వేధిస్తున్నారు



- ఆయా నాగేశ్వరమ్మ

ఆరునెలలుగా ఉద్యోగం నుంచి తప్పుకోవాలని సూపర్‌వైజర్ వేధిస్తున్నారు. ఆధార్‌కార్డులో వయస్సు నమోదుపైనా తప్పుగా మాట్లాడుతున్నారు. కేంద్రంలో అన్ని పనులు చేస్తున్నాను. ఈ ఉద్యోగం తప్ప వేరే ఆధారం నాకు లేదు.

మెడికల్ లీవ్ పెట్టినా రానివ్వడంలేదు



- కె.సుధారాణి, అంగన్‌వాడీ టీచర్, బొడ్డపాడు

గత ఏప్రిల్ 10 నుంచి అక్టోబరు 9 వరకు మెడికల్ లీవ్ పెట్టాను. అక్టోబరు 10న సీడీపీవోని కలిస్తే రెండు నెలలుగా జాయిన్ చేసుకోకుండా తిప్పుతున్నారు. రిజిస్టర్ పోస్టులో సెలవు చీటీ పంపించాను. పీడీని కలిసినా ఇంత వరకు తిరిగి విధుల్లోకి తీసుకోలేదు. నా సర్వీస్‌లో మెడికల్ లీవ్ ఎప్పుడూ పెట్టలేదు. ఇపుడు అవసరమై పెడితే చెల్లదంటున్నారు. ఉద్యోగంలోకి తీసుకుని న్యాయం చేయాలి.

ఆయాను మందలించిన మాట వాస్తవమే : సూజాత

వల్లూరుపాలెం-2 అంగన్వాడీ కేంద్రంలో ఆయాను గట్టిగా మందలించిన మాట వాస్తవమే. కేంద్రంలో శుభ్రత లేనందునే అనటం జరిగింది. వయస్సు సహకరించక ఆయా పని చేయలేకపోతోంది.

కమ్మేస్తున్న పొగ

(3వ పేజీ తరువాయి)

గాలి వాటుకు కొంత తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట, ఖమ్మం జిల్లాల వైపు వెళ్తోంది. మరికొంత రాజధాని అమరావతి, విజయవాడ నగరాలను చుట్టిముట్టేస్తోంది. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున చేలలో వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారు. తూర్పుకృష్ణాలో పెడన, బంటుమిల్లి, పెదపారుపూడి మండలాల్లో వరి కోతలు పూర్తి కావటంతో వందలాది ఎకరాల్లో వ్యర్థ గడ్డిని తగలబెడుతున్నారు. పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా, తూర్పు కృష్ణాజిల్లాలకు మధ్యన విజయవాడ నగరం ఉంది. దీంతో రెండు జిల్లాల ప్రభావం విజయవాడ మీద పడుతోంది.

పర్యావరణానికి చేటు

చేలల్లో గడ్డి తగలబెట్టడం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భూమిలో వేడిని పెంచడంతో పాటు అత్యధిక వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం వంటి సహజ విపత్తులకు కూడా పరోక్షంగా ఈ కాలుష్యం కారణం కానుంది. మట్టి సారాన్ని నష్టపరచటమే కాకుండా వృక్ష సంపద, వన్య ప్రాణులపై ప్రభావాన్ని చూపిస్తుంది.

కాలుష్యంపై రైతులకు అవగాహన అవసరం

పంటలు వేసే ముందు, కోతల ముందు రైతులకు అధికారులు పెద్ద ఎత్తున వ్యర్థ నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. పర్యావరణానికి హాని కల్పిస్తున్న తీరు, ప్రజల ఆరోగ్యం ఎలా దెబ్బ తింటుందో వివరించాలి. విద్యార్థుల ద్వారా తమ తల్లిదండ్రులకు చెప్పించటం వంటివి చేయాలి. అయినా పట్టించుకోకపోతే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గడ్డిని కాల్చకుండా ఏం చెయ్యొచ్చు!

రైతులు ఖర్చును దృష్టిలో పెట్టుకుని గడ్డిని కాలుస్తున్నారు. అలా కాకుండా చేలకు నీరు పెట్టి దానిని కుళ్లేలా చేయటం ద్వారా పంటకు కంపోస్టు ఎరువుగా అందించవచ్చునని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. దీని వల్ల మట్టి సారం పెరుగుతుంది. పంటలపై ఎరువుల ఖర్చు కూడా తగ్గుతుంది.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 665

సచివాలయాల రికార్డుల పరిశీలన



హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎల్లప్పుడు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సత్వర సేవ లు అందించాలని బాపులపాడు డిప్యూటీ ఎంపీడీవో కె.సంపత్‌కుమార్ సిబ్బం దిని ఆదేశించారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం బాపులపాడులోని మూడు సచివాలయాల రికార్డులను పరి శీలించి పారదర్శకంగా నిర్వహించాలని, సమయపాలన పాటించాలని సిబ్బం దికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో కార్యాలయం ఏవో త్రినాధరావు ఉన్నారు.



పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలర్‌ను అందజేస్తున్న వీరమాచనేని సత్యప్రసాద్

వాటర్ కూలర్ అందజేత

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ మంగళ వారం వాటర్ కూలర్‌ను బహూకరించింది. జంక్షన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తాగు నీటికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఏఎస్ఐ పెద్దిరాజు ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచ నేని సత్యప్రసాద్ దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన స్పందించి వాటర్ కూలర్‌ను అంద జేసి తన సేవా నిరతిని చాటుకున్నారు. కాగా గ్రామంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కొప్పాక సాంబసత్యనారాయణ కుటుంబానికి ఉపాధి నిమిత్తం ట్రస్ట్ తరుపున బడ్డీ అంద జేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వీరమాచనేని బుజ్జి, కడగల శ్రీనివాసరావు, గొట్టాపు వాసుదేవరావు పాల్గొన్నారు.

భార్యపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

పెనమలూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవపడి ఆమెపై కత్తితో దాడి చేసి గాయపరచిన వ్యక్తిని పెనమ లూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యనమలకుదు రుకు చెందిన బణావత్ రాము ఆటో నడు పుతూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి తా గుడు అలవాటు ఉంది. ప్రతి రోజూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడేవాడు. సోమ వారం సాయంత్రం తాగి వచ్చి భార్య పద్మతో గొడవపడి కూరగాయలు కోసే కత్తితో ఇష్టానుసారం పొడిచాడు. దీంతో ఆమె తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చేరింది. ఆసుప త్రిలో పద్మ ఇచ్చిన ఫిర్యాదుతో పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి రామును అదుపులోకి తీసుకొన్నారు.



రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ధాన్యం రైతులు అప్రమత్తంగా ఉండాలి

పెనమలూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చల్లని వాతావరణం వల్ల ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉంటుంది కాబట్టి రైతులు ధాన్యాన్ని రెండు రోజులపాటు మిల్లు లకు పంపవద్దని, మరికొన్ని రోజులు ఆరబె ట్టుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ సునిల్, మండల ఏవో శైలజ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని పోరంకిలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని వారు పరిశీ లించి రైతులతో మాట్లాడారు. రానున్న రెండు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బస్తాల్లోకి ఎత్తిన ధాన్యాన్ని టార్పాలిన్లు కప్పుకొని ఉంచుకోవాలని సూచిం చారు. అన్ని గ్రామాల్లో రైతులకు టార్పాలిన్లు అందజేశామని ఏవో శైలజ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

కంకిపాడు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దావులూరు టోల్ గేట్ వద్ద జరి గిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయా లయ్యాయి. సేకరించిన సమాచారం మేరకు.. మండలంలోని దావులూరుకు చెందిన గాలం కి వెంకటేశ్వరరావు మోటార్ సైకిల్‌పై మం గళవారం ఉదయం దావులూరు వైపు నుంచి ఉయ్యూరు వైపు వెళ్తున్నాడు. దావులూరు టోల్ గేట్ దాటిన అనంతరం రోడ్డు సైడు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొన్నాడు. ఈ ప్రమా దంలో వెంకటేశ్వరరావుకు తీవ్రగాయా ల య్యాయి. సమాచారం అందుకున్న టోల్ గేట్ కు సంబంధించిన అంబులెన్స్‌లో క్షత గాత్రు డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీ సులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

కౌశలం ఆన్‌లైన్ పరీక్షకు 17 మంది హాజరు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపా ది కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిం చిన కౌశలం సర్వేలో ఎంపిక చేసిన అభ్యర్థు లకు వారి నైపుణ్యంపై మంగళవారం 40 మందికి ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించగా 17 మంది హాజరైనట్లు బాపు లపాడు ఎంపీడీవో కె.జోగేశ్వరరావు తెలిపారు. మండలంలో నిర్వ హించిన సర్వేలో 866 మందిని నిరుద్యోగ యువతను గుర్తించగా వారిలో మొదటి విడ తగా 220 మందికి ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి గ్రామ సచివాలయంలో రోజుకు ఇరు వురికి చొప్పున ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

చెప్పేందుకే స్వచ్ఛత!

- ప్రభుత్వ కార్యాలయాలకు పట్టని స్వచ్ఛాంధ్ర
- చెత్త చెదారాన్ని పట్టించుకోని అధికారులు
- గ్రామంలో ప్రతి శనివారం మొక్కుబడిగా సాసా కార్యక్రమం
- మండల కేంద్రంలో అధ్వానంగా మారిన కార్యాలయాల పరిశుభ్రత



గోడలపైన పిచ్చిమొక్కలు వేలాడుతున్న ఉద్యానవన శాఖ భవనం దాని ఎదుట హౌసింగ్ కార్యాలయం భవనం గోడపైకి పాకుతున్న చెదల పుట్ట

(హనుమాన్‌జంక్షన్ - ఆంధ్రజ్యోతి)

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర (సాసా) కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాలకు పట్టని పరిస్థితి బాపులపాడు మండల కేంద్రంలో నెలకొంది. గ్రామాల్లో ప్రతి శనివారం స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్ర మాలను నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారులు తమ కార్యాలయాలు చుట్టూ పేరుకుపోతున్న చెత్తను పట్టించుకోకపోవడంతో అవి అపరిశుభ్రంగా దర్శన మిస్తున్నాయి. బాపులపాడు మండల పరిషత్ కార్యాలయం సముదాయంలో తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ, ఉద్యానవన, గృహనిర్మాణ శాఖ, వెలుగు తదితర కార్యాలయాలు వద్ద పరిశు భ్రతను పాటించే పరిస్థితి కనిపించడంలేదు. పచ్చ దనం పరిశుభ్రతలో ఆదర్శవంతంగా చూపించాల్సిన మండల కేంద్ర కార్యాలయాల పరిసరాలు అధ్వానం గా మారడంతో చర్చనీయాంశంగా మారాయి. కనీ సం తమ కార్యాలయాలు చుట్టూ పేరుకుపో తు న్న చెత్తను వారానికి ఒకసారైన తొలగించక పోవడంతో అధ్వానంగా మారుతున్నాయి. మండల కార్యాల యా ల్లో కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నప్ప టికీ కనీసం వాటి చుట్టూ పేరుకు పోతున్న చెత్తను శు భ్రం చేయడం లేదు. ప్రతి శనివారం నిర్వ హిస్తున్న సాసా కార్యాక్రమం స్ఫూర్తి మండల కేంద్రంలో కొర వడిందని పలువురు పెదవి విరుస్తున్నారు.





అధ్వానంగా తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగం.. భవనం ఎదుట, చుట్టూ చెత్త ,పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న మండల గృహ నిర్మాణ శాఖ కార్యాలయం

పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

డీఈవో పీవీజే రామారావు

ఉయ్యూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధిం చడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని డీఈవో పీవీ జే రామారావు అన్నారు. ఉయ్యూరు డివిజన్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత మూడు సంవత్సరాల పదవ తరగతి పరీక్షల ఫలితాలు విశ్లేషిం చి, వచ్చే మార్చిలో జరిగే పరీక్షల్లో నూరుశాతం ఉత్తీ ర్ణత సాధించడానికి ప్రతి పాఠశాల అనుసరించ వలసిన సూచనలు చేశారు. సీ,డీ గ్రేడ్ విద్యార్థులు, ఏ బీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ, ఈనెల 7న జరిగే జాతీయ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కేంద్రాల వివరాలు, విద్యార్థుల వివరాలతో పా టు స్పెషల్ క్లాస్‌ల పై సమీక్షించారు. డీవైఈఓ పద్మా రాణి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జాకీర్ అహ్మద్ పాల్గొన్నారు.



హెచ్‌ఎంల సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో పీవీజే రామారావు



ముస్తాబాదలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి

గన్నవరం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల వినియోగాన్ని అరి కట్టాలని మండల వైద్యాధికారి పర్వతనేని శ్రీహర్ష అన్నారు. మండలంలోని ముస్తాబా ద పీహెచ్‌సీ, నవజీవన్ బాలభవన్ సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ, అవగాహనతోనే మాదకద్ర వ్యాల వినియోగాన్ని అరికట్టవచ్చన్నారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని వివరించారు. తెలిసి తెలియని వయసులో విద్యార్థులు జీవి తాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. డాక్టర్ ఎస్.సత్యవతి, జోనల్ కో-ఆర్డినే టర్ జాకబ్ రాజు, బి.వెంకటేశ్వరరావు, ఎంపీహెచ్ జయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి



ఉయ్యూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కష్టపడి చదివి ప్రయో జకులై తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యా తులు తీసుకు రావాలని గరికపర్రు కు చెందిన బొమ్మారెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని జొన్నలగడ్డ అఖిలకు ప్రోత్సాహక బహు మతిగా రూ. 23వేలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చ దివి మంచి మార్కులు సాధిస్తే ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. బీవీఆర్ యూత్ అధ్యక్షుడు శ్యామ్, సెక్రటరీ సుబ్బారెడ్డి, బొమ్మరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు

ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో గుంతల రోడ్లకు మోక్షం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వీరవల్లి - ఆగిరిపల్లి రోడ్డుపై వీరవల్లి రైల్వేగేటువద్ద, రంగన్నగూడెం ప్రధా న రహదారిపై పడిన గుంతలను తక్షణం మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాలతో రూ.2కోట్ల 70లక్షలు నిధులు మంజూరు చేశారు. వీరవల్లి రైల్వే గేటు వద్ద అభివృద్ధి పనులను మంగళ వారం ప్రారంభించారు. ప్రొక్లెయిన్‌తో గుంతలను తొలగించి రహదారి పనులు షురూ చేశారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'గుంత పూడదు..నడక సాగదు' అనే కథనంతో పాటు వీరవల్లి ఉపసర్పంచ్ లంక అజయ్ కాకులపాడులో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో రహదారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే చెరుకు సీజన్ మొదలవుతున్న దృష్ట్యా తక్షణం మరమ్మతులు చేయాలని ఆదేశించారు.



చీఫ్ ఇంజనీర్ విజయకుమారితో చర్చిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేయండి

గన్నవరం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్ పరిధిలో ఉన్న రహదారులు, డ్రెయిన్లలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చీఫ్ ఇంజనీర్‌ను కోరారు. మంగళవారం సాయం త్రం పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ కె.విజయ కుమారి గన్నవరంలోని కార్యాల యంలో ఎమ్మెల్యే వెంకట్రావును కలిసి నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధిపై చర్చించారు. నియోజకవర్గంలో గుంతలు పడిన రహదారులను తక్షణమే మరమ్మ తులు చేయటం లేదా పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లో డ్రెయిన్ల పనులు చేపట్టి మురుగు సక్రమంగా పారుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని, నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని చెప్పారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దివ్యాంగుల దినో త్సవాన్ని పురస్కరించుకొని మానవత జంక్షన్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని అప్పనవీడు జడ్పీ హైస్కూల్‌లో ఆశాజ్యోతి, ఆదిత్య బధిర ది వ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆశాజ్యోతి మానసిక, ఆదిత్య బధిర విద్యార్థులకు వేర్వేరుగా పరుగు పందెం, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. పోటీల్లో రెండు పాఠశాలల విద్యార్థులు 8 ప్రథమ, 8 ద్వితీయ స్థానాల్లో విజయం సాధించారు. బుధవారం నిర్వహించనున్న దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఆటల పోటీలను ప్రారంభించిన మానవత జంక్షన్ శాఖ అధ్యక్షుడు బానాల నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాలయాల నిర్వాహకులు వెంకటస్వామి, ఆకుల వెంకటరమణ, హైస్కూల్ హెచ్‌ఎం పుష్పావతి, పీఈటీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆటల పోటీల్లో ఆశాజ్యోతి, ఆదిత్య బధిర విద్యార్థులు

విద్యార్థులకు మానవత ఆర్థిక సాయం

గన్నవరం, డిసెంబరు 2 (ఆంధ్ర జ్యోతి): చదువుకు పేదరికం అడ్డుకా రాదని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కర్రా వరప్రసాద్ అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో వీకేఆర్ కళాశాలలో చదువు తున్న ఐదుగురు విద్యార్థులకు రూ.3వేల చొప్పున రూ.15వేలు మంగళవారం అంద జేశారు. ఈ సంద ర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, లక్ష్యసాధనతో విద్యా ర్థులు అనుకున్నది సాధించాలన్నారు. ఛైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరు నెల లకొకసారి రక్తదానం చేయవచ్చని వివ రించారు. అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, పొట్లూరి రామ కృష్ణారావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, ముక్కామల సుబ్బా రావు, కనగాల వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి.శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాతరంగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి : వీసీ

● వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ప్రారంభం రేపు



మచిలీపట్నం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : ఈనెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు కృష్ణాయూనివర్సిటీ ప్రాంగణంలో కృష్ణాతరంగ్-2025ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వీసీ కె.రాంజీ తెలిపారు. యూనివర్సిటీ సెనేట్‌హాలులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కృష్ణాతరంగ్-2025ను 4వ తేదీ 10.30 గంటలకు భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఇతర ప్రముఖులు విచ్చేస్తారన్నారు. కృష్ణాతరంగ్‌లో భాగంగా 28 అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు వీటిలో ఉంటాయన్నారు. యూనివర్సిటీ పరిధిలోని 144 కళాశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఒక్కో ఈవెంట్‌లో 49 మంది పాల్గొనేందుకు అవకాశం కల్పించామన్నారు. కృష్ణాతరంగ్ విజేతలను ఈనెల 16 నుంచి జరిగే అంతర్ యూనివర్సిటీ పోటీలకు పంపుతామన్నారు. యూనివర్సిటీ రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఎన్ ఉష, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

కృష్ణావర్సిటీ వాలీబాల్ జట్ల ఎంపిక నేడు, రేపు

విజయవాడ(స్పోర్ట్స్), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల వాలీబాల్ టోర్నమెంట్, యూనివర్సి టీ జట్ల ఎంపిక ఈ నెల 4, 5 తేదీల్లో జరుగుతాయని శాతవాహన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సిహెచ్.సంగీతరావు తెలిపారు. 4వ తేదీ 10.30 టోర్నమెంట్ ప్రారంభం అవుతుందన్నారు. క్రీడాకారులు 5వ తేదీ ఉద యం 10.30 గంటలకు అర్హత పత్రాలతో హాజరుకావాల్సిందిగా కోరారు. వివరాలకు 9492939377లో సంప్రదించాల్సిందిగా కోరారు.

అండర్-16 క్రికెట్ జట్టు కోచ్‌గా లక్ష్మణ్



కంకిపాడు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అండర్-16 ఆంధ్రా క్రికెట్ జట్టు బౌలింగ్ కోచ్‌గా కంకిపాడు మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన వెంగల లక్ష్మణ్‌ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేసన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 7వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాయ్‌పూర్‌లో జరిగే అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో ఆం ధ్రప్రదేశ్ అండర్-16 జట్టుకు లక్ష్మణ్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరిస్తారు. తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన బీసీసీఐ, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులకు వెంగల లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో అదుపు తప్పి డ్రైవర్ మృతి



మృతుడు దేసు నాగరాజు

పమిడిముక్కల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కన చెరువులోకి పల్టీకొట్టిన ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. మం టాడ నుంచి వీరంకిలాకు వైపు ముగ్గురు మహిళా ప్రయాణికులతో వెళుతున్న ఆటో రెడ్డిపాలెం రామాలయం సమీపాన అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెరువులో పల్టీ కొట్టింది. ఈ ఘటనల ఆటో డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఇద్దరు మహిళా ప్రయాణికులకు గాయాలయ్యాయి. ముసలినాయకపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ దేసు నాగరాజు (45) కపిలేశ్వరపురానికి చెందిన బి.లక్ష్మి, మొవ్వ మండలం అయ్యంకికి చెందిన పామర్తి కుమారి, మరో మహిళను మంటాడలో ఆటోలో ఎక్కించుకుని వీరంకిలాకు వైపు వెళ్తుండగా, రెడ్డిపాలెం వద్ద నాగరాజుకు తీవ్ర అనారోగ్య సమస్య వచ్చింది. ఆటో అదుపుచేయలేకపోవడంతో పక్కన ఉన్న స్తంభాన్ని ఢీకొని చెరువులో పడిపోయింది. ముగ్గురు మహిళలను స్థానికులు రక్షించారు. నాగరాజు అప్పటికే మృతి చెందాడు. ప్రమాదంలో పామర్తి కుమారి తలకు గాయం కాగా, లక్ష్మి నడుము గాయమైంది. పమిడిముక్కల పోలీసులు గాయపడిన వారిని ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మవిశ్వాసంతో అన్నింటా రాణిస్తూ...

చెదరని ఆత్మవిశ్వాసం వారి సొత్తు.. తాము అన్నింటా రాణిస్తామనే నమ్మకం వారిలో ఉంది. తాము దేనిలోనూ తీసిపోమంటున్నారు. ఉన్నతంగా ఎదగాలనే దృఢసంకల్పానికి వైకల్యం అడ్డురాదని ఎంతో మంది దివ్యాంగులు నిరూపిస్తున్నారు. చదువు, క్రీడలు, వ్యాపారాల్లో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తే మరింత అద్భుతాలు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామంటున్నారు. డిసెంబరు 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ)

జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి కృష్ణాజిల్లాలో 1.50 లక్షల మంది దివ్యాంగులున్నారు. వీరిలో దాదాపు ఆరు వేల మంది ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. మరికొంత మంది క్రీడల్లో రాణిస్తూ జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో చాలా మంది దివ్యాంగులు చిన్న చిన్న వ్యాపారాల్లో స్థిరపడుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అభివృద్ధి దిశగా సాగుతున్నారు.

నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ప్రతిభను గుర్తించడమే లక్ష్యం

డిసెంబరు 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం. దివ్యాంగుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, తద్వారా వారికి కావాల్సిన వనరులను సమకూర్చడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం.దివ్యాంగుల హక్కులు కాపాడుతూ, వారికి అవకాశాలు కల్పిస్తూ, వారిలో విశ్వాసం ప్రోదికల్పడమే ఈ దినోత్సవ సారాంశం. పని ప్రదేశాల్లో వారిపై కరుణ కాకుండా గౌరవం చూపాలని మానసిక వైదులు చెబుతున్నారు.

నేడు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేడుకలు

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసింది. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొంటారు. సీఎం చేతుల మీదుగా దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు వాహనాలు, ల్యాప్‌ట్యాప్‌లు, స్మార్ట్ ఫోన్‌లు, వీల్ చైర్‌లు, ఇతర ఉపకరణాలు అందించనున్నట్లు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు ప్రకటించారు.

ధైర్యంగా ముందుకెళ్లాలి



వైకల్యం అనేది బలహీనత ఏమాత్రం కాదు. ధైర్యంగా ముందడుగు వేయడమే నాకు తెలిసిన విజయ రహస్యం. నాకు స్విమ్మింగ్ అంటే ఇష్టం. ఎంత కష్టమైనా శిక్షణ తీసుకున్నాను. ఇప్పటి వరకు రెండు అంతర్జాతీయ పతకాలు, 20 జాతీయ పతకాలు సాధించాను. గాంధీనగర్‌లోని సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్‌లో శిక్షణ ఇస్తున్నాను.

- ఎ.లక్ష్మణ్, అంతర్జాతీయ స్విమ్మర్, విజయవాడ

కష్టపడితే ఏదైనా సాధ్యమే



చిన్ననాటి నుంచి నా స్నేహితులు ఎంతో ప్రేమగా ఉండేవారు. వారితో గడుపుతుంటే నా లో వైకల్యం ఉందనే విషయమే మర్చిపోయేవాడిని. ఇంటర్, ఐటీఐ పూర్తి చేసి రైల్వేలో ఉద్యోగం సాధించాను. విజయవాడ రైల్వే స్టేషన్‌లో పీఎస్ఆర్‌గా డ్యూటీ చేస్తున్నాను. సమాజం నుంచి ఆదరణ లభిస్తే దివ్యాంగులు అద్భుతాలు సాధిస్తారు.

- కె.లవకుమార్, రైల్వే ఉద్యోగి, విజయవాడ

లోకోపైలెట్ల 48 గంటల దీక్ష ప్రారంభం



రైల్వేస్టేషన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైల్వేల ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. దీర్ఘకాల సమస్యలు పరిష్కారం కోరుతూ లోకో పైలెట్లు డీఆర్ఎం కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు నిర్వహించే 48 గంటల నిరసన దీక్ష చేపట్టారు. శిబిరాన్ని ఉద్దేశంచి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభు త్వం కార్మిక వ్యతిరేక విధానా లోకో రన్నింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఐదు సంవత్సరాలుగా నియామకాలు నిలిపివేయడం వల్లే సిబ్బంది కొరత తీవ్రమైందని యూనియన్ ఆరోపించింది. లోకో రన్నింగ్ స్టాఫ్ విజయవాడ డివిజన్ అధ్యక్షుడు ఎం.వెంకటేశన్ అధ్యక్షత వహించారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

విజయవాడ లీగల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిపై నేరం రుజువుకావడంతో 20 సంవత్సరాల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవానీ మంగళవారం తీర్పు చెప్పారు. బాలిక (15) డాబా కొట్ల సెంటర్‌లోని కిరాణా షాపులో పని చేస్తోంది. రాత్రి ఇంటికి వచ్చే సమయంలో 2021 జులై 20న ప్రకాష్‌నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ వల్లెపు వసంతకుమార్ (25) తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడినట్లు బాలిక చెప్పింది. తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో పైవిధంగా న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

పీఏసీఎస్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై పోరాటం

6 నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళన

హనుమాన్‌జంక్షన్ రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను అధికారులకు, నాయకులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సహకారం ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపనేని రాజేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్యాచరణతో కూడిన పోస్టర్‌ను మంగళవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీపీఎస్ హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు తోట కృష్ణారావు, సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జెఏసీ) ఆధ్వర్యంలో న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకూ డిసెంబరు 6వ తేదీ నుంచి పోరాటం చేస్తామన్నారు. డిసెంబరు 6వ తేదీన నల్ల బాడ్జీలతో నిరసన తెలుపుతూ విధుల నిర్వహణ, 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా డీసీసీబీ బ్రాంచిల వద్ద ఉద్యోగుల ధర్నా, 16, 22 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా సహకార కార్యాలయాలు, డీసీసీబీ ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నా, వినతిపత్రం అందజేయడం, 29వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నా చేపడతామని వివరించారు. ప్రభు త్వం స్పందించని పక్షంలో జనవరి 5వ తేదీ నుంచి విజయవాడ ధర్నా చౌక్‌లో జిల్లాల వారీగా ప్రతిరోజు 26 జిల్లాలు పూర్త య్యే వరకూ రిలే నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. సహకార సంఘ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లేలా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో పాల్గొని న్యాయపరమైన డిమాండ్ల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.వి.ఆర్.మోహనరావు, కార్యవర్గ సభ్యులు నాగరాజు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు తోట కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి వీరపనేని రాజేశ్వరరావు

శబరిమలకు పది ప్రత్యేక రైలు సర్వీసులు

రైల్వేస్టేషన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప భక్తుల రద్దీని పురస్కరించుకుని శబరిమలకు పది ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు విజయవాడ డివిజన్ పీఆర్వో నుస్రత్ మండ్రూపకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 07117 సిరిపూర్ కాగజ్‌నగర్ - కొల్లం జంక్షన్ ఈనెల 13న శనివారం నాడు నడుస్తుంది. 07119 చర్లపల్లి - కొల్లం జంక్షన్ బుధవారాలలో నడుస్తుంది. ఈనెల 17, 31 తేదీలలో రెండు సర్వీసులు నడుస్తుంది. 07121 చర్లపల్లి - కొల్లం జంక్షన్ ఈనెల 20వ తేదీ శనివారం ఒక సర్వీసుగా నడుస్తుంది. 07123 హెచ్.ఎస్.నాందేడ్ - కొల్లం జంక్షన్ ఈనెల 24వ తేదీ బుధవారం ఒక సర్వీసుగా నడుస్తుంది. 07118 కొల్లం జంక్షన్ - చర్లపల్లి సోమవారం నడుస్తుంది. ఈనెల 15వ తేదీన ఒక సర్వీసుగా నడుస్తుంది. 07120 కొల్లం జంక్షన్ - చర్లపల్లి రెండు సర్వీసులుగా ఈనెల 19, జనవరి 2 తేదీల్లో శుక్రవారాలలో బయలుదేరుతుంది.. 07122 కొల్లం జంక్షన్ - చర్లపల్లి ఈనెల 22వ తేదీ సోమవారం ఒక సర్వీసుగా నడుస్తుంది. 07124 కొల్లం జంక్షన్ - చర్లపల్లి ఒక సర్వీసుగా ఈనెల 26వ తేదీ శుక్రవారం నడుస్తుంది.

26 మంది మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పెనమలూరు మండలం కానూరులోని కొత్త ఆటోనగర్‌లో అరెస్టయి రిమాండ్ ఖైదీలుగా ఉన్న 26 మంది మావోయిస్టులకు విజయవాడ ఆరో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. పెనమలూరు పోలీసులు మొత్తం 28 మందిని గడచిన నెల 18వ తేదీన కొత్త ఆటోనగర్‌లో ఉన్న శ్రీ మారుతి భవనం మూడో అంతస్తులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలో ఇద్దరు మావోయిస్టులు మైనర్లని వైద్యులు ధ్రువీకరించారు. 26 మంది మావోయిస్టులు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్నారు. రిమాండ్ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్‌లో న్యాయాధికారి ముందు హాజరుపరిచారు. ఈనెల 15 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ జి.లెనిన్‌బాబు ఆదేశాలు ఇచ్చారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు పూర్తి సహకారం : కలెక్టర్ లక్ష్మీశ


కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఈనెల 27, 28 తేదీల్లో జరిగే ప్రపంచ తెలుగు రచయితల మహాసభల విజయవంతానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మహాసభలకు చేయూత నివ్వాల్సిందిగా ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొట్లూరి హరికృష్ణ, గోళ్ల నారాయణరావు మంగళవారం కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.



కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను



- సంయుక్త

'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

● "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.

● ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.

● బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహారాజ్' నా ఫేవరేట్ చిత్రం.

● తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.

అఖండ 2 టికెట్ ధరల పెంపు

- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతిచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గోట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమ కథా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాదరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్ర్కీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి వచ్చేది అప్పుడే



రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్గియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫోటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ

రణ్‌వీర్ క్షమాపణలు



కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజ్‌తో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతార'పై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార' సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చాడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. 'హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యధార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 665

నాణ్యమైన సరుకులను అందజేయాలి

పెదపారుపూడి, డిశంబరు 2(ఆంధ్రజ్యోతి) : రేషన్ డీలర్లు నాణ్యమైన సరుకులను ప్రజలకు అందజేయాలని, లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వానపాముల రేషన్ షాపులో ఆయన తనిఖీలు నిర్వహించారు. డిసెంబరు నెలలో రేషన్ సరుకులు తీసుకున్నారో లేదో, నాణ్యమైన సరుకులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ సరుకులు నిర్దేశించిన ధరకంటే ఎక్కువ తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గోవిందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీను నాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బాలోత్సవంలో పతకాలు సాధించిన విశ్వభారతి విద్యార్థులు

బాలోత్సవంలో విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : గుడివాడలో నిర్వహించిన గుడివాడ బాలోత్సవంలో పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విశ్వభారతి విద్యార్థులు అత్యధికంగా పతకాలను సాధించిన ట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలాపన, జానపద నృత్యం, కూచిపూడి నృత్యం, కోలాటం వంటి విద్య, సాంస్కృతిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పలు పతకాలను సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 2026 జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జాతీయ స్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయస్థాయి బాలికల కబడ్డీ పోటీలకు వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, ఫెడరేషన్ పెద్దలతో ఆతిధ్యం, రవాణ, వసతి ఏర్పాట్లపై నిర్వహించనున్న నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించే అవకాశం గుడివాడకు రావడం సంతోషకరమన్నారు. పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 45 జట్లు పాల్గొనున్నాయన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోటీల నిర్వహణపై ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం సహకారంతో నిర్వహించే పోటీల విజయవంతానికి క్రీడాభిమానులు, దాతలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. నిర్ణీత సమయం లోపు వచ్చే తుది జట్ల జాబితా అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ ఇంజినీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, జాతీయ స్థాయి పోటీల నిర్వహణ కార్యదర్శి ఎస్.గంగాధర్, కమిటీ సభ్యులు ఎన్.రవిబాబు, బి.అనీల్, యం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

దోసపాడు నీటిసంఘం అధ్యక్షుడి అన్న కుమారుడి మృతి



మణిబాబు

పెదపారుపూడి, డిశంబరు 2(ఆంధ్రజ్యోతి) : దోసపాడు నీటి సంఘం అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు అన్న శివప్రసాద్ కుమారుడు మణిబాబు(43) మంగళవారం మృతి చెందారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ సజ్జా శివకుమార్, దగాని లెనిన్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గుడ్లవల్లేరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : డోకిపర్రులో వేంచేసియున్న భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పి.వి. కృష్ణారెడ్డి, సుధా దంపతుల పర్యవేక్షణలో నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, పి.నాగిరెడ్డి, ప్రసన్న, పి.వి సుబ్బారెడ్డి, సుమలతల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలుత ఆలయంలోని ఉత్సవమూర్తులకు వేదపండితులు విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. సేనాధిపతి ఉత్సవం, అంకురారోహణ, వాహనం(తిరుచ్చి), పల్లకి సేవ నిర్వహించారు. సాయంత్రం మహాక్షేత్రానికి అనుబంధంగా ఉన్న వరసిద్ధి వినాయక దేవాలయానికి విఖానసనాచార్యులు, విశ్వక్సేనుల ఆధ్వర్యంలో వెళ్లి భూదేవిని ప్రార్థిస్తారు. అనంతరం పుట్టమన్ను తెచ్చి పాలతో తడిపిన ధాన్యాలను 12 మూకుళ్లలో వేసి దేవాలయ పరిసర ప్రాంతాల్లో ధాన్యం సమృద్ధిగా పండటంతో పాటు, పాడి పంట అభివృద్ధి చెందాలని ఉత్సవాల అంకురారోహణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. డిసెంబరు 5వతేదీ వరకు ప్రతిరోజూ విశేష హోమాలు, ఉత్సవాలు, ఊంజల వాహన సేవలు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ తెలిపారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ నిర్వాహకులు

చెరువుగట్టును పటిష్ఠం చేయాలి

● మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్

గుడివాడ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : కొత్త మంచినీటి చెరువుగట్టుపై బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పటిష్ఠం చేసేందుకు చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులను మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక 25వ వార్డులోని హెడ్ వాటర్ వర్క్సను ఆయన తనిఖీ చేశారు. పాత మంచినీటి చెరువు గట్టుకు మరమ్మతులు చేసిన ప్రాంతాన్ని డిప్యూటీ ఇంజనీర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త మంచినీటి చెరువు గట్టుపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ప్రధాన గేటుకు మరమ్మతులు చేసి బయట వ్యక్తులు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెడ్ వాటర్ వర్క్స వద్ద గల ఫౌంటెన్‌కు మరమ్మతులు చేసి మనుగడలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ హెడ్ వర్క్స సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చెరువుగట్టును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్

అంకమ్మతల్లి ఆలయ హుండీలో నగదు చోరీ

పామర్రు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వేంచేసి యున్న శ్రీకరుమారి అమ్మన్ అంకమ్మతల్లి దేవాలయంలోకి సోమవారం రాత్రి దొంగలు చొరబడి, ఆలయ ప్రాంగణంలో గల హుండీలను పగల గొట్టి అందులో దాదాపు నాలుగు వేల చిల్లర నాణేలతోపాటు కరెన్సీ నోట్లను అపహరించుకుని పోయారు. ఆలయ నిర్వహకులు వరదా అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి ఎస్సైలు రాజేంద్రప్రసాద్, సత్యకళలు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ వి.సుభకార్‌తోపాటు డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం పరిశీలించారు. అదేవిధంగా స్థానిక బందరు రోడ్డులోని దుర్గానగర్ కాలనీలో ఆగంతకులు ఇండ్లలోకి ప్రవేశించే సమయంలో ఇండ్ల యాజమానులు అప్రమత్తం కావడం గమనించి పారిపోవడం సీసీ టీవీ ఫుటేజీలో నమోదైనట్టుగా స్థానికులు తెలిపారు.



హుండీని పరిశీలిస్తున్న సీఐ సుభాకర్, ఎస్సైలు

ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి

● కె.ఎస్ అప్పారావు

గుడివాడ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ఏఎన్ఆర్ కళాశాల పాలక వర్గ కార్యదర్శి కె.ఎస్ అప్పారావు అన్నారు. మంగళవారం స్థానిక అక్కినేని నాగేశ్వరరావు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కంప్యూటర్ ఫండమెంటల్స్, నెట్ వర్కింగ్, ప్రోగ్రామింగ్‌పై క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్.ఆర్.కె ప్రసాద్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగె రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న అప్పారావు



వితరణ అందజేస్తున్న దాత మెరుగుమాల గంగరాజు

గోశాల షెడ్డు నిర్మాణానికి వితరణ

గుడివాడ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : స్థానిక గంగా పార్వతీ సమేత భీమేశ్వరస్వామి దేవస్థానంలో గోశాలలో రేకుల షెడ్డు నిర్మాణం నిమిత్తం మెరుగుమాల రాజ్యలక్ష్మీ జ్ఞాపకార్థం భర్త మెరుగుమాల గంగరాజు రూ.50,116లు, కృష్ణారావు, గృహలక్ష్మీ దంపతులు పైపుల నిమిత్తం రూ.50,116లు విరాళంగా మంగళవారం స్థానిక దేవస్థాన కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణు గోపాలరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు సత్యనారాయణ(చిన్నా), తూంపూడి సాంబశివరావు, కారుమూరి వెంకట రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు రౌడీషీటర్ల బైండోవర్

గుడివాడ : సత్ప్రవర్తన నిమిత్తం ఆరుగురు రౌడీషీటర్లను మంగళవారం తహసీల్దార్ కిరణ్ ఎదుట బైండోవర్ చేసినట్లు వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ రామయ్య తెలిపారు.

డిప్యూటీ ఎంపీడీవోగా పూర్ణచంద్రరావు

పెదపారుపూడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జె.విమాదేవిని కలిసి మండల డిప్యూటీ ఎంపీడీవోగా పి.పూర్ణచంద్రరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దమద్దాలి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై పూర్ణచంద్రరావు డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్‌డబ్ల్యూఎస్)గా బదిలీ అయ్యారు.

రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి

పమిడిముక్కల : ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోపోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీబీ ప్రసాద్, కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ఆరోపించారు. కపిలేశ్వరపురం ధాన్యంకొనుగోలు కేంద్రం మంగళవారం సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని అక్కడకు వచ్చిన తహసీల్దార్ నవీన్‌కుమార్, ఏవో గణేశ్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి రైతుల ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొను గోలులో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని, గోనెసంచులు, లారీలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. పండించిన ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నాయకులు మాటలు ఆచరణలో లేవన్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా రైతులనుండి ధాన్యం ప్రభుత్వం తీసుకోవాలన్నారు. గోనెసంచులు, ధాన్యం తీసుకు వెళ్లేందుకు వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు.

ధాన్యం దిగుమతి కొరకు రైతు రైస్ మిల్లుకు వెళ్ల నవసరం లేదని తహసీల్దార్ నవీన్‌కుమార్ అన్నారు.మిల్లుకు వెళ్లిన ధాన్యంలో తేమ ఉందని, తప్ప, తాలు ఉన్నా యని మిల్లర్లు పిలిచి బేరాలాడుతున్నారని రైతులు తహసీల్దార్ దృష్టికి తీసుకు వెళ్లారు. రైతులను ఇబ్బంది పెడు తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.

దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

గుడివాడ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జన్మదినం సందర్భంగా మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీ వద్ద జనసేన నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్‌ను టీడీపీకి చెందిన వ్యక్తి చించేశారని, దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం టిడ్కో కాలనీలో బ్యానర్ వద్ద శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్‌ను చింపివేయడం అప్రజాస్వామిక, హుందాతనం లేని చర్య అని ఆరోపించారు. రాజకీయాల్లో ఉన్నత విలువలను నిలబెట్టాలని కోరుతున్నామన్నారు. ఈ హేయమైన చర్యకు టీడీపీకీ చెందిన వ్యక్తి కారణమని, తక్షణమే ఎమ్మెల్యే వెనిగండ్ల సదరు వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జనసేన నాయకులు వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



చిరిగిన బ్యానర్ వద్ద నిరసన తెలుపుతున్న జనసేన శ్రేణులు



గరికపర్రులో పెంచలయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

తోట్లవల్లూరు, డిసెంబరు 2, (ఆంధ్రజ్యోతి) : గంజాయి, డ్రగ్స్‌ని వ్యతిరేకించిన నెల్లూరుజిల్లా సీపీఎం సభ్యుడు, ప్రజా కళాకారుడు పెంచలయ్యను దారుణంగా హత్య చేయటం దారుణమని, ఈ హత్యకు పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు కె. కొండల బాబు ప్రభుత్వాన్ని కోరారు. గరికపర్రులో మంగళవారం ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో పెంచలయ్యకు నివాళిలర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ హత్యను ప్రాజానాట్య మండలి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలతో యువత నిర్వీర్యం అవుతోందని, దీనిని బయట పెట్టినందుకు పెంచలయ్య హత్యకు గురి కావటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుల్లయ్య, ఆదిశేషు, కె ప్రభుదాసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం



తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కూచిపూడి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం స్థాపించి 40 సంవత్సరాలైన సందర్భంగా కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాపీఠంలో అధ్యాపకులు, విద్యార్థులు వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యేలేశ్వరపు శ్రీనివాస్, ఫణికుమార్, వెంకట దుర్గాభవాని, హరనాథ్ శాస్త్రి, వెంకటేశ్వరరావు, నాట్య విద్యార్థులు, స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చిరు జల్లులు .. ధాన్యం రైతుల బేజారు



రొయ్యూరులో కరకట్టపై ధాన్యంపై కప్పిన పట్టాలు

తోట్లవల్లూరు, డిసెంబరు 2, (ఆంధ్రజ్యోతి) : దిత్వా తుపాను బలహీనపడినప్పటికీ దాని ప్రభావం తగ్గలేదు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి సన్నని జల్లులు కురవటం ప్రారంభం కావటంతో ధాన్యం రైతులు బేజారెత్తారు. సోమవారం నుంచి మబ్బులు ఉన్నా చినుకులు లేకపోవటంతో ఆరబెట్టిన ధాన్యాన్ని మంగళవారం వాన చినుకులతో గుట్టలుగా చేసి పరదాలు కప్పి జాగ్రత్తలు తీసుకోవలసి వచ్చిందని రైతులు తెలిపారు. కాగా రొయ్యూరులో భారీగా ధాన్యం నిల్వలు పేరుకుపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో అధికారులు విఫలం చెందుతున్నారని రైతులు బహిరంగంగా విమర్శలు చేశారు. తహసీల్దార్ కుసుమ కుమారి రొయ్యూరులో ధాన్యాన్ని పరిశీలించారు. వర్షానికి తడవకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయించాలని రైతులు కోరారు.

కూచిపూడి: కాటాలు వేసిన ధాన్యం తరలించటం లేదని, నూర్చిన ధాన్యం కాటాలు వేయటం లేదని కాజ గ్రామస్థులు స్థానిక గ్రామ సచివాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. తమ గోడును ఏ అధికారి పట్టించుకోవటం లేదని, రెండు రోజుల నుంచి వర్షం కురుస్తుండటంతో ఏమీ చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నట్లు గ్రామానికి చెందిన రైతులు పేకేటి సీతారామిరెడ్డి, రావులపాటి కాజిరెడ్డి, రామస్వామి, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావులు పేర్కొన్నారు. త్వరగా అధికారులు స్పందించి కాటాలు వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, నూర్చిన ధాన్యాన్ని వెనువెంటనే కాటాలు వేయించాలని వారు కోరారు. కూచిపూడి, మొవ్వ, ఆవిరిపూడి, నిడుమోలు, భట్లపెనుమర్రు, పెడసనగల్లు, చిన ముత్తేవి, పెదపూడి తదితర గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



కాజ సచివాలయం వద్ద ఇబ్బందులను వివరిస్తున్న రైతులు



పామర్రులో..

పామర్రు : దిత్వా తుపాను ప్రభావంతో పామర్రులో మంగళవారం కురుస్తున్న వర్షానికితోడు బలమైన చలిగాలులు వీస్తుండడంతో అటు అన్నదాతలతోపాటు, ఇండ్లలో చిన్నలు, పెద్దలు చలిగాలులకు తీవ్ర అసౌకర్యాలకు లోనైనారు. రైతులు ఉరుకులు పరుగులతో ఆరబెట్టిన ధాన్యాన్ని రక్షించుకునే పనుల్లో నిమగ్నమైనారు. మరోరెండు రోజుల పాటు వరి కోతలు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి శివనాగరాణి రైతులకు సూచించారు. ఇప్పటికే కోతలు ముగించుకుని పంటను ఆరబెట్టుకున్న వారికి తక్షణమే ఆర్ఎస్‌కేలో ప్రభుత్వం అందించే టార్పాలిన్ పట్టాలు తీసుకుని ధాన్యం రాశులపై కప్పుకోవాలన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 665

వైద్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం : బుద్ధప్రసాద్

అవనిగడ్డ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పేద వర్గాల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. 50 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.51,89,869లు ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 861 మందికి రూ.6,94,13,626లు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.


ఎల్‌వోసీలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మినుము సాగుపై రైతులకు శిక్షణ

మోపిదేవి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో మినుము సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు భూసార పరిరక్షణ అంశాలపై మండలంలోని వెంకటాపురంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. రైతు సేవా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం అధికారులు పద్మజా రాణి, జ్యోతిర్మయి మినుము సాగులో చేపట్టాల్సిన చర్యలను రైతులకు వివరించారు. భూమి ఆరోగ్యం, భూసార పథకం 2025-26 ద్వారా భూసార పరీక్ష పత్రంపై రైతులకు ప్రదర్శన, అవగాహన కల్పించారు. అనంతరం మండలి వెంకట్రామ్ మినుము విత్తనాలు పంపిణీ ప్రారంభించారు. అనంతరం వెంకటాపురంలో రహదారుల వెంబడి ఆరబోసిన ధాన్యాన్ని స్థానిక నాయకులతో కలసి వెంకట్రామ్ పరిశీలించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు, వీఏఏలు వి.అనూష, కె.యశ్వంత్, వై.మౌనిక పాల్గొన్నారు.

వరి, మొక్కజొన్న సాగు రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

ఘంటసాల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో వరి, మొక్కజొన్న పంటను సాగు చేసే రైతులు 5వ తేదీలోపు తమ పేర్లను స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో నమోదు చేసుకోవాలని కేవీకే సమన్వయ కర్త డి.సుధారాణి తెలిపారు. రబీ కాలానికి గానూ బయోఫోర్టిఫైడ్ వరి, మొక్క జొన్న పంట వేయటానికి ఆసక్తి గల రైతులకు పరిశోధన నిమిత్తం విత్తనం ఉచితంగా అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.

మెరుగైన సేవలందించాలి

గూడూరు: ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన సేవలు అందించాలని డీసీ ఛైర్మన్ పోతనస్వామి అన్నారు. మంగళవారం గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డీసీ ఛైర్మన్ పోతన స్వామి సందర్శించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ డైరెక్టర్ బేతాళ స్వామి, సూపరింటెండెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


పెదప్రోలు వద్ద జాతీయ రహదారిపై గుట్టలుగా ధాన్యపు రాశులు


ఘంటసాలపాలెంలో పరదాలు కప్పి ఉన్న ధాన్యం


చేవేంద్రలో వర్షానికి తడిసిన వరి పనలు

తరలని ధాన్యం..ఆరని పనలు

• ఆవేదనలో అన్నదాతలు

మోపిదేవి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : యంత్రాలతో వరి కోతలు కోసి, నూర్పిళ్లు చేసిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందంగా ఉండటంతో రహదారుల వెంబడి ధాన్యం రాశులు గుట్టలు గుట్టలుగా ఉన్నాయి. మండలంలోని పెదప్రోలు, మోపిదేవి, వెంకటాపురం, శివరామపురం, కొక్కిలిగడ్డ గ్రా మాల్లో ఖరీఫ్ వరిని యంత్రాల ద్వారా నూర్పిడి చేశారు. వందల ఎకరాల్లో నూర్పిడి చేసిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తేమ శాతం నిబంధనలతో కదలడం లేదు. ఆరుదల లేదంటూ కొనుగోళ్లు అం తంత మాత్రమే చేస్తున్నారు. గోనె సంచులు అందుబాటులో లేకపోవటంతో రహదారుల వెంబడి పరదాలు కప్పి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారం రోజులుగా ఎండ లేకపోవటం, మబ్బులతో చినుకులుగా పడుతూ ఉండటంతో ధాన్యాన్ని ఆరబోసే అవకాశం కూడా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎనిమిది రోజులుగా ధాన్యాన్ని రహదారిపై గుట్టలుగా పోసి తేమ శాతం చూసేందుకు రైతు సేవ కేంద్రానికి వెళ్లగా, మరి కొద్ది రోజులు ఆరబెట్టండి అంటూ చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తేమ శాతం నిబంధనలు సడలించి రహదారులు వెంబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలంటూ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఘంటసాల : తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతంగా ఉండటం, మధ్యాహ్నం నుంచి తేలికపాటి జల్లులు పడటంతో రైతుల్లో ఆందోళన అధిగమైంది. పనలు తడిసిపోవటంతోపాటు మిషన్ కోత కోసిన ధాన్యం తేమశాతం అధికంగా ఉండటంతో నిల్వ ఉంచుకోవటంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వా తావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆవేదనకు లోనవుతున్నారు. ఘంటసాల మండలంలోని వివిధ గ్రామాల్లోని రహదారుల వెంబడి ధాన్యం రాశులపై పరదాలు కప్పి రక్షించుకుంటున్నారు.

వర్షంతో రైతులు విలవిల

పెడన రూరల్ : దిత్వా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతులు విలవిలలాడిపోతున్నారు. తేమశాతం నిబంధనలతో కొనుగోళ్లు ఆలస్యం కావటంతో రోడ్లపక్కనే ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. అధికారులు చర్యలు తీసుకుని మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తరలింపు చేస్తున్నారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని అధికారులు చెప్తున్నప్పటికీ పక్వానికి వచ్చిన పంట కోయకపోతే గింజ రాలిపోతుందని రైతులు హడావడిగా కోతలు కోస్తున్నారు. యంత్రాల సహాయంతో కోతలు కోసిన ధాన్యం తేమశాతం 27 ఉన్నప్పటికీ మిల్లర్లతో మాట్లాడి పంపించటం జరిగిందని, రోజుకు 700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తున్నామని ఏవో జెన్నీ తెలిపారు. పాడి ఉన్న రైతులకు వరిగడ్డి అవసరం కావడంతో కోతలు కోసి కుప్పలు వేద్దామనుకున్న సమయంలో వర్షం రావటంతో ధాన్యం మొలకొస్తుందని భయపడుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు 60 శాతం వరికోతలు జరిగాయి.

వర్షానికి తడిచిన వరి పనలు

చల్లపల్లి : వాయుగుండం ప్రభావంతో మంగళవారం వర్షం కురవటంతో పనలమీదున్న వరి తడిసి ముద్దయింది. దిత్వా తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తాయనే వార్తలతో కోతలు పూర్తిచేసి హడావుడిగా కుప్పలు వేసుకున్నారు. పూర్తిస్థాయిలో ఆరని పనలను కుప్పలు వేయలేకపోవటంతో వర్షానికి తడిచిపోయాయి. పాగోలులో కోతలు పూర్తయిన చేలల్లో వరి పనలు వర్షానికి తడిచాయి. గ్రామాల్లో రహదారులు, హైవేలపై ధాన్యపు రాశులను టార్పాలిన్లు కప్పి రైతులు భద్రం చేసుకోగా, వర్షం కురియటంతో మంగళవారం టార్పాలిన్లు తొలగించి విక్రయించే అవకాశం లేకుండా పోయింది. వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలిస్తేనే గానీ రైతులు పూర్తిస్థాయిలో ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశం లేదు.

ఆగని వాన జల్లులు

నాగాయలంక: అడపాదడపా వాన జల్లులు పడుతూనే ఉన్నాయి. అధికారులు హెచ్చరికలు జారీ చేయటంతో రైతులు వరికోతలను వాయిదా వేసుకున్నారు. వాతా వారణ శాఖ 4వ తేదీ వరకు దిత్వా ప్రభావం ఉంటుందని చెప్పటంతో కోతకొచ్చిన పంట ఏమైపోతుందోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కోతలు ఆలస్యమవ్వటంతో రైతులు దిగాలు పడిపోతున్నారు.

మెగా సమావేశానికి సిద్ధం కావాలి

కలెక్టర్ బాలాజీ


దేశాయిపేట ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులను సంసిద్ధం చేయాలని విద్యాశాఖాధికారులకు కలెక్టర్ బాలాజీ సూచించారు. మెగా పీటీఎం నిర్వహిస్తున్నందున మంగళవారం కలెక్టర్ రాజుపేట నగర ప్రాథమి కోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ పరీక్షల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేశాయిపేటలోని మునిసిపల్ హైస్కూల్ లో కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన పరికరాలను, క్రీడా సామ గ్రిని పరిశీలిం చారు. హోలిస్టిక్ రికార్డులు, బేస్‌లైన్ పరీక్షల నివేదికలను అడిగి తెలు సుకు న్నారు. కార్యక్రమంలో డీవైఈవో శేఖర్ సింగ్, ఎంఈవోలు దుర్గాప్రసాద్, గురు ప్రసాద్, శోభారాణిపాల్గొన్నారు.

యోగా సాధకులు ఆదర్శం కావాలి

యోగా సాధకులు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ బాలాజీ అన్నారు. మంగళవారం ఉదయపునడక మిత్ర మండలి హాలులో నిర్వహించిన యోగా శిక్షణలో కలెక్టర్ పాల్గొన్నారు. యోగాంధ్రను స్ఫూర్తిగా తీసుకుని పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు.

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

● 27మంది పందెం రాయుళ్ల అరెస్టు

●రెండు కార్లు, 30 మోటార్ సైకిళ్లు, 16 మొబైల్స్ స్వాధీనం

అవనిగడ్డ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డ మామిడి తోటల్లో కోడిపందేల శిబిరంపై మంగళవారం పోలీసులు దాడిచేసి 27 మంది పందెం రాయుళ్లను అరెస్టు చేశారు. అవనిగడ్డ శివారు బందలాయిచెరువు సమీపంలోని మామిడి తోటల్లో ఒక రాజకీయపార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నేత నేతృత్వంలో కొద్ది నెలలుగా కోడిపందేలు నిర్వహిస్తున్నట్లుగా ఫిర్యాదులు రావటంతో డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ నేతృత్వంలో పోలీసులు పక్కాప్రణాళికతో మంగళవారం దాడులు నిర్వహించారు. పందెం రాయుళ్లతోపాటు రెండు కార్లు, 30 మోటార్ సైకిళ్లు, 16 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ట్రావెల్స్ వ్యాన్‌లో యాత్రికుల వలె పందెం జరిగే ప్రదేశాలకు వెళ్లి ఒక్కసారిగా వారిని చుట్టుముట్టి అరెస్ట్‌చేశారు. ఒక పార్టీకి చెందిన నేత నిర్వహిస్తున్న శిబిరం కావటంతో దాదాపు రెండు గంటలపాటు పోలీసులకు, నిర్వాహకులకు నడుమ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకు న్నప్పటికీ రాజకీయ ఒత్తిడిలను అధిగమించి పోలీసులు పందెంరాయుళ్లను, వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మోపిదేవి, నాగా యలంక, అవనిగడ్డ పోలీసులు సమష్టిగా ఈ దాడులను నిర్వహించి పందెం రాయుళ్లను అరెస్ట్‌చేసి, వాహనాలను స్వాధీనం చేసుకోవటంతో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

స్క్రబ్ టైపస్ కేసులపై ప్రత్యేక దృష్టి : డీఎంహెచ్‌వో

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్క్రబ్ టైపస్ కేసులపై ప్రత్యేక దృష్టి వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో యుగంధర్ తెలిపారు. ఒరియెంటియా సుట్సుగాముషి బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. పిల్లులు, ఎలుకలు వంటి పెంపుడు జంతువుల నుంచి మనుషులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. పొలాలు, పొదలు, గడ్డి వంటి ప్రదేశాల్లో తిరగడం మంచిది కాదన్నారు. జ్వరంతో మొదలయ్యే ఈ వ్యాధి కొందరికి తలనొప్పి, ఒళ్లు నొప్పులు, అలసట, దద్దుర్లు, నల్లటి మచ్చలు ఏర్పడతాయన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ ప్రోత్సాహం

జిల్లా పరిశ్రమల అధికారి నాగేంద్రభూపాల్

చల్లపల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వివిధ రాయితీలు అందిస్తుందని జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై.నాగేంద్రభూపాల్, చల్లపల్లి ఎంపీడీవో ఆనందకుమారి అన్నారు. చల్లపల్లి మహిళా సమాఖ్య భవనంలో ఉద్యం రిజిస్ట్రేషన్ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ చిన్నపరిశ్రమల అభివృద్ధిలో భాగంగా ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎంఎస్ఎంఈ సెక్టార్ అభివృద్ధి చెందాల్సిందిగా ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రాధాన్యతారంగంలోని ఎంఎస్ఎంఈ లకు అందించే వివిధ రుణసదుపాయాలు, సబ్సిడీల ద్వారా లబ్ధిపొందేందుకు ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి అన్నారు. ప్రభుత్వ సహకారం ఉపయోగించుకుని ప్రతి ఇంటి నుంచీ ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలని సూచించారు. డీఆర్‌డీఏ ఏపీఎం కె.శ్రీనివాస్, సీసీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగేంద్ర భూపాల్



ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ భవనం

కోడూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కోడూరు శివారు స్వతంత్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో రూ.50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం ప్రారంభానికి నోచుకోలేదు. భవనం ఎన్‌హెచ్ఎం15 ఫైనాన్స్ హెల్త్ గ్రాండ్స్‌తో నిర్మించిన సుమారు ఏడాదిన్నర పూర్తయినప్పటికీ నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ఒక్క డాక్టర్ మాత్రమే స్థానిక ప్రజలకు వైద్యం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ప్రజల సౌకర్యార్థం నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించి, ఆరోగ్య కేంద్రంలో మరొక డాక్టర్‌ని నియమించాలని కోరుతున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

తహసీల్దార్ వనజాక్షి

చల్లపల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో 25, 26 శాతం తేమశాతం ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనలు(ఎఫ్ఏక్యు నిబంధనలు) అనుసరించి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందని తహసీల్దార్ డి.వనజాక్షి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గోనెసంచులు, వాహనాలు అందుబాటులో ఉన్నాయనీ, దళారుల మాటలు నమ్మి రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దని కోరారు. కొంతమంది దళారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలతో సంబంధం లేకుండా ఆఫ్‌లైన్‌లో రైస్‌మిల్లర్లకు అమ్ముతామంటూ రైతులకు మాయమాటలు చెప్పి ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎక్కడా ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు జరగటంలేదనీ, ప్రభుత్వ కేంద్రాల ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు జరుగుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ మంగళవారం పలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి సీఈవోలు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు.


లక్ష్మీపురం సొసైటీలో రికార్డు పరిశీలిస్తున్న తహసీల్దార్ వనజాక్షి



సంపూర్ణ భగవద్గీత పారాయణ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం జగన్నాథస్వామి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో సంపూర్ణ భగవద్గీత పారాయణ నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గంపల దుర్గాభవాని, ట్రస్టు బోర్డు సభ్యులు తంగిరాల మిధున వ్యాస్, సత్యవాణి, సత్యకుమారి, జయలక్ష్మి, వెంకటమహాలక్ష్మి, సత్యనారాయణ, ఫణీంద్ర, కార్యనిర్వహణాధికారి మాధవీలత, అర్చకుడు బృందావన సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పైడమ్మ ఘటం ఊరేగింపు



పెడన, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పెడనలో పైడమ్మ ఘటం ఊరేగింపు వైభవంగా జరుగుతోంది. వంశపారంపర్యధర్మకర్తలు తోట పైడేశ్వరరావు, తోట నాగరాజు పర్యవేక్షణలో మేళతాళాలతో డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఘటంను రోజుకో ప్రాంతంలో కన్నుల పండుగగా ఊరేగిస్తున్నారు. మంగళవారం ఘటంను పట్టణంలోని కర్ణంవీధి, మఠంవీధి, నాయీబ్రాహ్మణ వీధి, ఎన్‌టీఆర్ పార్కు వీధిలో ఊరేగించారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని రంగుల అలంకరణ కోసం మచిలీపట్నం వెళ్లిన పైడమ్మ అమ్మవారు తిరిగి పెడనకు వచ్చే వరకు పట్టణంలో అమ్మవారి ఘటం ఊరేగింపు కొనసాగుతుంది.